సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి | ఆదివారం 24 జనవరి, 2016 సంపుటి : 1 సంచిక 17 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

## సిడ్నీ టైటిల్ సానియా జోడీ కైవసం



**సిడ్నీ :** అద్భుత ప్రదర్శనతో గత ఏడాది అదరగొట్టిన సానియా మీర్జా, మార్టినా హింగిస్ జోడీ కొత్త సంవత్సరంలోనూ విజయాలతో దూసుకుపోతోంది. బ్రిస్బేన్ టైటిల్‌ను సాధించి డబుల్స్‌లో ప్రపంచ నంబర్ వన్‌గా సానియా, నంబర్ టూగా హింగిస్ నిలిచిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ప్రతిష్టాత్మక సిడ్నీ ఇంటర్నేషనల్ టెన్నిస్ టోర్నీ ఫైనల్లో ఈ జోడీ గెలుపొందింది. ఇప్పటివరకు ఈ జోడీ 30 మ్యాచ్‌ల్లో విజయం సాధించడమే కాక 11 టైటిళ్లను తమ ఖాతాలో వేసుకుని సంచలనం సృష్టించింది. వీటిలో ఏడు టైటిళ్లను వరుసగా సాధించడం విశేషం. వింబుల్డన్, యుఎస్ ఓపెన్ వంటి టైటిళ్లఉ కూడా వీరి ఖాతాలో ఉన్నాయి. శుక్రవారం జరిగిన ఫైనల్ల్ కారోలిన్ గార్షియా, క్రిస్టినా మడెనోవిక్‌పై 1- 6, 7-5, 10-5 తేడాతో సానియా జోడీ విజయం సాధించింది.

## రాష్ట్ర ప్రజలకోసం.. రాజధాని నిర్మాణం కోసం.. ప్రార్థించండి

### - మంత్రి పీతల సుజాత




**రాజధాని వార్తలు, ఏలూరు :** ముఖ్యమంత్రి సారధ్యంలో నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలోనూ,రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తాను కోరుకుంటున్నానని ఆ విధంగా ప్రార్థనలు చేస్తున్నానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పీతల సుజాత అన్నారు.సమితి ఎడ్యుకేషనల్ ఎన్విరాన్‌మెంట్ సోషల్ అండ్ హెల్త్ యాక్షన్ ఛారిటబుల్ ఆర్గనైజేషన్ 91వ ప్రార్ధనా కాల్ సెంటర్‌ను ఏలూరు ఆర్‌ఆర్‌పేట సుబ్బమ్మదేవి హైస్కూల్ రోడ్‌లో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ దేవుని యందు విశ్వాసము ఉంచు ప్రతివారు నిత్యజీవము పొందునట్లు అనుగ్రహించారన్నారు. 8 లో




పండగ అంటే ఎంతో సందడి... సంతోషం.. సుఖం...హోయి...ఆనందం. ఇప్పుడిది సంక్రాంతి పండగ... అంటే మరింత హాయి, మరింత సుఖం, మరింత ఆనందం, సంతోషం ...కాని ప్రజలలో వీటన్నిటిని దూరం చేసింది ఇప్పటి సంక్రాంతి పండగ. పండగకు ఆనవాళ్ళు మన పల్లెటూర్లు. ప్రస్తుతం పల్లెటూర్లన్ని బీడు భూములుగా మారాయి. పంటలు తగ్గాయి. రైతన్న లేడు. అందరు పట్టణం దారి పట్టారు. పల్లె వాతావరణం కను మరుగవుతున్నది. ప్రకృతి పరవశం తగ్గి పోతున్నది. పండగ రోజుల్లో కూడా ప్రజలు సాధారణ జీవితాన్ని గడపాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి కారణం పాలకులా?.. ప్రజలా?... మేము చేస్తున్నదంతా ప్రజల కోసమేనంటారు పాలకులు..... పాలకులు చేస్తున్నవి మాకు ఫలితానివ్వడం లేదని, మా బతుకుల్లో వెలుగులు నింప లేకపోతున్నా రంటున్నారు ప్రజలు. ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది అందరిని పలకరించిపోదామని నవ్వుతూ వచ్చింది సంక్రాంతి.... దానిని చూసి నవ్వలేని పల్లె ఏడ్చింది. పల్లెల్లో పండగ సంబరాలు కరువయ్యాయి. కళావిహీనమైన ప్రజలే కనిపించారు. సంక్రాంతి కాంతులు తగ్గాయి. ఎడ్లబండ్లపై వచ్చే ధాన్యపు గింజలు ఇళ్ళను చేరుకోలేదు. పచ్చని పొలాలు పచ్చదనాన్ని కోల్పోయాయి. పల్లె అందాలు మసకబారాయి. పల్లె బాధ చూసి పండగ నవ్వుకుంది.హా...హ్హా...హ్హా.... ఎప్పుడూ ఆనందంతోనాకు స్వాగతం పలికే నీకు ఈ గతి పట్టించింది నిన్ను పాలిస్తున్న రాజులేగా అంది. నిజమే కదా ! అనిపించింది. రాష్ట్రాన్ని అందంగా తీర్చిదిద్దుతామని, అద్భుత ఆకాశ హార్మ్యాలు నిర్మిస్తామని, ప్రపంచ స్థాయిలో మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని అందుకు బోలెడంత స్థలం కావాలని పచ్చని పంట ఎక్కడ కనపడినా అక్కడ వాలిపోయి దానిని తమ సొంతం చేసుకుంటున్నారు బడా నాయకులు. ఏ యేడాదికాయేడాది పచ్చదనం కరువై, భూ వాతవరణం వేడెక్కుతున్నది. మానవుని ఆయుష్షు తగ్గుతున్నది. జన జీవితాల్లో జీవం కరువు అవుతున్నది. అయినా తమకేమీ పట్టనట్లు నాయకులు, పాలకులు తమ ఇళ్ళల్లో పండగ సంబరాలు ఉత్సాహంగా జరుపుకుంటూనే ఉన్నారు. పండగ రోజుల్లో ప్రజల కష్టాలు ఎలా ఉన్నాయంటే కాగా సంక్రాంతి పండుగకు హైదరాబాద్ వంటి మహా నగరాలలో నివసించే ప్రజలు తమ సొంత ఊళ్ళకు తరలి వెళ్ళారు. స్కూళ్ళు, కళాశాలలకు సెలవలు ప్రకటించడం, ప్రభుత్వ కార్యాలయాలకు 2 లో



అన్నవరంలో 'రాజధాని వార్తలు' వారపత్రికను ఆవిష్కరిస్తున్న అన్నవరం దేవస్థానం ఈవో నాగేశ్వరరావుతో ఎడిటర్ పఠాన్ హెచ్‌ఖాన్

రాజధాని వార్తలు వార పత్రికను ఎడిటర్ పఠాన్ హచ్‌ఖాన్ శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ సన్నిదిలో ఈవో నాగేశ్వరరావుతో ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ్యాంధ్ర రాజధానిలో తొలి తెలుగు పత్రికను రాయపూడిలో స్థాపించటం అభినందనీయమని, ఈ పత్రిక రాజధాని, రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ప్రజల దృష్టికి తీసుకువస్తున్న కృషిని అభినందించారు. ఈ పత్రిక అన్నవరం సత్యనారాయణస్వామి వారి దీవెనలతో దినదిన ప్రవర్ధమానం చెంది ప్రజల మన్నలను పొందగలదని ఆకాంక్షించారు.

## ఉర్దూ స్కూలును అభివృద్ధి చేయండి

**రావా ప్రతినిధి, రాయపూడి :** నవ్యాంధ్ర రాజధాని అమరావతి పరిధిలోని ప్రధాన గ్రామమైన రాయపూడిలోని ఉర్దూ పాఠశాలను అభివృద్ధి చేయాలని కోరుతూ ఇటీవల జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఉర్దూ పాఠశాలకు ప్రహరీ గోడ లేనందున తాళాలలు, తలుపులు పగలగొట్టి కొంతమంది అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడతున్నారని విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. టాయిలెట్స్ కూడా సరిగా లేవని, తాగునీటి కొరత ఉన్నదని తెలిపారు. నీటి వసతి సరిగా లేనందు వల్ల పాఠశాలలో చదివే విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ పంపు కాని, బోర్ పంపును గాని స్కూలులో ఏర్పాటు చేసేందుకుఅధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా ప్రభుత్వం వారు సర్వే చేస్తున్న లంక భూమల వివరాలను తెలియచేయాలని కోరుతూ రాయపూడి సీపీఐ పార్టీ శాఖ జన్మభూమి అధికారులకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తాడికొండ నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి పచ్చల సాంబశివరావు, లంక భూమి సాగుదారులు విజ్ఞాపన పత్రాన్ని అందించారు. దీని నకలును ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, ఏపీసీఆర్‌డీఏ డైరెక్టర్ బి.ఎల్. చెన్నకేశవులుకు సమర్పించారు. మొత్తం ఎంత లంక భూమి ఉంది, సాగుదార్లు ఎంతమంది ఉన్నారు, సొసైటీలు, సొసైటీ సభ్యులు అందరిని గుర్తించి వారందరికీ తగు ప్యాకేజ్ ప్రకటించాలని వారు కోరారు. అదే విధంగా ప్రభుత్వ అవసరాల కోసం పేదల ఇళ్ళు తొలగించాల్సి వస్తే వారికి తగిన ప్రత్యామ్నాయంచూపాలని కూడా కోరారు.

## రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

- పరిశ్రమల రంగంలో రూ. 2,01,277
- సీఆర్‌డీఏలో రూ. 13,300 కోట్లు
- 328 ఒప్పందాలపై అంగీకారం, 9,58,896 మందికి ఉపాధి
- మొత్తం రూ. 4,67,577 కోట్లకు ఒప్పందం

**రావా, ప్రతినిధి, రాజదాని :** సాగార నగరంలో జరిగిన మూడు రోజుల భాగస్వామ్య సదస్సులో ..అనూహ్యంగా పెట్టుబడులు పోటెత్తాయి. 334 సంస్థలతో ఒప్పందాలు కుదిరాయి. రూ.4,67,577 కోట్లతో పరిశ్రమల స్థాపనకు అవగాహన కుదిరింది. దాదాపు 9,58,896 ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మూడోరోజు సదస్సులో పర్యాటక రంగంలో రూ. 7840 కోట్ల మేర ఒప్పందాలు జరిగాయి. ఐవరీశాండ&, వైకేఎం ఎంటర్‌ప్రైజెస్, ఇంటర్‌గ్లోబల్ హాస్పిటాలిటీ కంపెనీలు అవగాహన కుదుర్చుకున్నాయి. మురళీ ఫార్చ్యూన్ హోటల్స్ సంస్థ విజయవాడలో ఏడున్నర ఎకరాల్లో భారీ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించనుంది. మరోవైపు ఎస్సెల్‌గ్రూప్ రూ. 73 వేలకోట్లతో 10 వేల ఎకరాల్లో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయనుంది. 200 పరిశ్రమల ఏర్పాటుకు ఎస్సెల్ గ్రూప్‌తో ఒప్పందాలు కుదిరాయి. రూ. 13 వేల కోట్లతో సోలార్ ప్యానెల్స్ పరిశ్రమను నెలకొల్పనుంది. ఇదిలా ఉంటే ప్రత్యేక హోదా లేకపోయినా లక్షలాది కోట్ల పెట్టుబడులు వచ్చాని, ఈ స్థితిలో ప్యాకేజీ ఇస్తే సరిపోతుందనే వాదనను తెరమీదకు తీసుకు వచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విశ్లేషకుల వాదన. పెట్టుబడిదారులు కోరిన చోట కోరిన మౌలిక సదుపాయాలు, భూములు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధం కాగా, సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం అయ్యింది కేంద్రమంత్రులు, గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాంగత్యంలో పారిశ్రామికవేత్తలంతా ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు.

# మాస్టర్ ప్లాన్‌పై రాయపూడిలో అవగాహన సదస్సు



## ఆందోళన వ్యక్తం చేసిన రైతులు

**రావా ప్రతినిధి, రాయపూడి :** నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించిప్రభుత్వం విడుదల చేసిన మాస్టర్‌ప్లాన్‌పై రాయపూడిలో సిఆర్‌డిఎ అధికారులు అవగాహన సదస్సును ఇటీవల నిర్వహించారు. ఈ సదస్సులో సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ ప్రసన్న వెంకటేష్, సిఆర్‌డిఎ లాండ్స్ డైరెక్టర్ బి.ఎల్.చెన్న కేశవులు, ఎంపీపీ వడ్లమూడి పద్మలత, తుళ్ళూరు మండల జడ్పీటీసీ సభ్యులు బెజవాడ నరేంద్రబాబు తదితరులు పాల్గన్నారు. ఈ సమావేశంలో స్థానిక రైతులు మాస్టర్ ప్లాన్‌పై పలు సందేహాలను లేవనెత్తారు. ప్రభుత్వం విడుదల చేసిన మాస్టర్ ప్లాన్ గందరగోళంగా ఉన్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గ్రామ కంఠాలను కదిలించబోమని భూ సమీకరణ సమయంలో మంత్రి నారాయణ ఇచ్చిన హామీని వారు గుర్తు చేశారు. కాని మాస్టర్‌ప్లాన్ ప్రకారం గ్రామ కంఠాల మధ్య నుంచి పెద్ద పెద్ద రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. అలాంటి నిర్మాణాలపై స్థానిక రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలకు నచ్చే విధంగా మార్పులు చేస్తామని అధికారులుచెబుతున్న మాటలు నమ్మ శక్యంగా లేవని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతు నాయకులు మాజీ ఎంపీపీ మల్లెల హరేంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ రాజధాని నిర్మాణంలో భూములిచ్చిన రైతులకు భాగస్వామ్యం కల్పిస్తామని ముందు నుంచి చెబుతున్న ప్రభుత్వం గాని, మంత్రులు గాని ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేక పోయారని ఆరోపించారు. మాస్టర్ ప్లాన్‌లో రైతులకు ఇచ్చిన ప్లాట్ల వివరాలు అంతా గందరగోళంగా ఉన్నాయన్నారు. మాస్టర్ ప్లాన్ అంతా ఇంగ్లీషులో ఉందని, పెద్దగా చదువుకోని రైతులకు అది అర్థం కావడం లేదన్నారు. దీనిని తెలుగులోకి మార్చి రైతులకు అర్థమయ్యే రీతిలో ప్రచురించి ఇవ్వాలని కోరారు. దీనిపై రైతుల సందేహాలను నివృత్తి చేసిన తరువాతే ప్రభుత్వం అడుగు ముందుకు వేయాలని హెచ్చరించారు. మరో రైతు మల్లెల శేషగిరి రావు మాట్లాడుతూ రాజధాని గ్రామాల్లో ప్రవహించే కొండవీటి వాగు ఎటువైపు మరులుస్తారో తెలపాలని డిమాండ్ చేశారు. ఆ వాగు ప్రవహించేటప్పుడు కృష్ణా నదికి కూడా వరదలు వస్తాయన్నారు. గ్రామ కంఠాల చుట్టూ ఎత్తైన ప్రాంతంలో ప్రభుత్వ భవనాలను నిర్మిస్తే ఆ వరద నీరంతా రైతులకు ఇచ్చిన ప్లాట్‌లలోకి ప్రవహించి పరిస్థితి మరో మద్రాసులా తయారవుతుందని పేర్కొన్నారు. అసైన్డ్ భూములకు సంబంధించిన నష్టపరిహారంపై ప్రభుత్వం ఏమీ చెప్పకుండా ల్యాండ్ పూలింగ్ క్రింద భూములను తీసుకుంటున్నదని, దీంతో ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లుతున్నదని తెలిపారు. భూ సమీకరణ సమయంలో రైతులకు చెప్పిన విధంగా మాస్టర్‌ప్లానలో పొందుపరిచిన విషయాలు వేరే విధంగా ఉన్నాయన్నారు.





దీనిపై సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ ప్రసన్న వెంకటేష్ స్పందిస్తూ ఇది కేవలం ముసాయిదా ప్రణాళిక మాత్రమేనని అన్నారు. రాజధాని ప్రాంతంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఒక్క రైతు, గ్రామస్తుని సలహా తీసుకుని వారి సూచనల మేరకు మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేస్తామని హామీ ఇచ్చారు. లింగాయపాలెం, మందడం, వెలగపూడి, వెంకట పాలెం, ఉద్దండరాయని పాలెం గ్రామాల్లో జరిగిన అవగాహన సదస్సులను కూడా ప్రజలు, రైతులు బహిష్కరించారు. అసైన్డ్ భూములపై స్పష్టత ఇచ్చిన తరువాతే అధికారులు గ్రామంలో అడుగు పెట్టాలని కురగల్లు వాసులు సమావేశాన్ని బహిష్కరించారు.

### రాయపూడి కాలనీ వాసుల ఆందోళన

ప్రభుత్వం విడుదల చేసిన మాస్టర్ ప్లాన్ ప్రకారం రాయపూడి గ్రామ కంఠంలోని సర్వే నెంబర్లు 288,289 మధ్యలో నుంచి పెద్ద పెద్ద రహదారుల నిర్మాణం జరగనున్నది. ఈ సర్వే నెంబర్లలోని భూమిలో రాయపూడి కాలనీ ఉంది. తమ కాలనీలో రహదారుల నిర్మాణం జరిగే తమ నివాసాలను కోల్పోవలసి వస్తుందని కాలనీ వాసులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అలా కాకుండా గ్రామ కంఠం వెలుపలి నుంచి రోడ్లను నిర్మించి తమ నివాసాలను కాపాడాలని ప్రభుత్వ భవనాలను కూడా గ్రామ కంఠాలకు వెలుపల నిర్మించుకోవాలని వారు అధికారులను కోరుతున్నారు.

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
రాజధాని వార్తలు

# కలం

## రాజధాని ప్రాంతంలో సడిలేని సంక్రాంతి

కిందటేడాది మాట... ఆకుపచ్చని చీరను కట్టుకొన్న భూమాత నుదిటి ఉషోదయ కుంకుమతో చూడముచ్చటగా ఉంది. పైరుపంటలతో, పిట్టల కిలకిలా రావాలతో పొలం పనుల వారి అందెలసవ్వడి, లేగదూడల మెడలో మువ్వల రవళిలతో రాజధాని ప్రాంత ప్రకృతి పరవశించింది. ఉదయం నాలుగు గంటలనుంచి మహిళలు పొలంపనుల్లో ఉండగా, సాయంత్రం నుంచి రాత్రివరకు పొలం దగ్గర మగవారు కాపలా ఉండేవారు. ఎప్పుడు చూసినా పిల్లా, జెల్లా, గొడ్డూ, గోదా, కోళ్లు, మేకలుతో ఊరంతా సందడిగా ఉండేది. సంక్రాంతికి ఏ ఇంటి ముందు చూసినా ధాన్యపురాశులతో నిండుగా ఉండేది. పట్నాల్లో చదువుకుంటున్న పిల్లలు, నగరాల్లో ఉద్యోగులు సంక్రాంతికి పల్లెటూర్లు చేరి చిన్ననాటి ముచ్చట్లు చెప్పుకుంటూ పొలాల గట్లుపై నడుస్తుంటే ప్రాణం లేచి వచ్చేనట్లుండేది . దాంతో మళ్లీ పండగ వచ్చేవరకు ఈ అనుభూతుల అస్వాదనతో పని ఒత్తిడి తగ్గించుకునేవారు. విజయవాడ నుంచి బయలుదేరి ఉండవల్లి మీదుగా పెనుమాక రావడానికి రెండు గంటలు పట్టేది. తుళ్లూరుకైతే ఏకంగా ఐదు గంటల ప్రయాణం. రోజుకు నాలుగంటే...నాలుగే ఆర్టీసీ బస్సులు... పెనుబాక, కృష్ణాయపాలెం రాగానే ఉల్లి పంటలు, ములగ ఉండేవి. నాన్‌వెజ్ కర్రీల్లోకి ఉల్లికాడను చివరిగా వేస్తే ఆ రుచే వేరు.. మరీ ముఖ్యంగా చేపలకూరలో.. తర్వాత వెంకటపాలెం రోడ్డు మీదికి రాగానే అరిటి తోటలు (కూర, పండ్లు) ఉండేవి. వాటినుంచే వచ్చే గాలి ఎంతచల్లగా, హాయిగా ఉండేదంటే ఏసీలు కూడా వాటి ముందు బలాదూరే... ఇంకా దొండ పందిరి, చెరుకు, పసుపు తోటలతో అలరారుతుండేవి. మందడంలో మొక్కజొన్న పంటలు.. జొన్నలకోసం వేలకొద్దీ రామచిలకలు ఆకుల్లో ఆకులై ఎంత అందంగా ఉండేవో... వాటికి తోడు కాకులు ...ఎక్కడ చూసినా పచ్చదనం.. మందడం నుంచి లోపలికి వెళ్లగానే తాళ్లాయపాలెంలో కళ్లకు మేలు చేసి, చూపు చక్కబరిచే క్యారెట్ పంటలు చాలా ఉండేవి. మల్కాపురం రాగానే బొంబాయి శనగలు, అరటి, చెరకుతో అలరారేవి... వెలగపూడి దానిలో కూడా చెరకు, దొండపందిరిలు వాటి సంరక్షణ చేసే కూలిపనివారు ఎంతోమంది ఉండేవారు. మోదులంక పాలెంలో క్యారెట్, క్యాబేజీ, పండేవి. లింగాయపాలెంలో కొత్తిమీర, పుదీన, కంద, క్యారెట్ పండించేవారు. మోదులంకాయపాలెంలో సువాసన భరితంగా ఉండే కరివేపాకు తోటలు ఉండేవి. మోదులింగాలపాలెం నుంచి లోపలికి వెళితే ఉద్ధండరాయపాలెంలో పసుపు, కంద, మొక్కజొన్నలు ఎక్కువగా పండుతుండేవి. మధ్యలో క్యాబేజీ, క్యాలీఫ్లవరులను పండించే రైతు రారాజులు ఉండేవారు. రాయపూడిలో ఒకవైపు జామ, మరోవైపు నిమ్మతోటలు సువాస వెదజల్లుతుండేవి. జామకోసం రామ చిలకలు ఎక్కడినుంచో వచ్చి వాలేవి. చిలక ఎంగిలి జామ ఎంత రుచో...అబ్బరాజుపాలెం, బోరిపాలెంలో నిమ్మ, మొక్కజొన్న, అరటి, ఉండేవి. వీటితో ఉండవల్లి నుంచి బోరిపాలెం వరకు ఉన్న మూడు పంటలు పండే జరీ భూములు పూర్తి అయ్యాయి. దీన్ని దాటివెళితే మెట్ట ప్రాంతం...తుళ్లూరు నుంచి అనంతవరం నుంచి గుంటూరు వరకు మిర్చి, పత్తి పండేవి. ఇదంతా గతం...

ప్రస్తుతం రాజధాని పరిస్థితులు వేరే ఉన్నాయి. ప్రభుత్వమే పండుగ చేస్తుంది. రైతులకు పొలాలు లేవు...పంటలులేవు..కూలి పనులు లేవు...డబ్బులు లేవు... సంక్రాంతి సందడి లేదు...పొలాలిచ్చిన రైతులు రాజధాని హైవేరోడ్ల కోసం ఊర్లు, ఇళ్లూ కూడా పోతాయని బిక్కుబిక్కు మంటున్నారు. ప్రభుత్వం దీనిపై అత్యవసరంగా ప్రతిస్పందించి, వారిలో అభద్రత పోగొట్టాలి. ఈ పరిస్థితిని చక్కదిద్ది ప్రజలకు భరోసానివ్వాలి. వారికి జీవనాధారం చూపాలి. అప్పుడే వారికి నిజమైన సంక్రాంతి.

## తూరుపు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

**వైసిపి ఏలూరు నగర అధ్యక్షుడు గుడిదేశి శ్రీనివాసరావు**



**రావా ప్రతినిధి, ఏలూరు :** తూరుపు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆ సంఘం అధ్యక్షుడు గుడిదేశి శ్రీనివాసరావు అన్నారు.ఏలూరు పట్టణ తూర్పుకాపుల విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం, యువత కమిటీ కార్యవర్గంప్రమాణస్వీకారంస్దానిక పవర్‌పేటలోని బోరోతు అచ్చియ్య కళ్యాణమండపంలో జరిగింది.నూతనంగా ఏర్పాటైన సంఘ సభ్యులచే మాజీ మంత్రి బత్స సత్యన్నారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశానికి బత్స సత్యన్నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా గుడిదేశి శ్రీనివాసరావు మాట్లాడుతూ తూరుపు కాపు కులస్తులు ఎన్నో ఎళ్లుగా అభివృద్దిలో వెనుక బడి ఉన్నారన్నారు. వైఎస్ ప్రభుత్వ హయాంలో తూర్పు కాపు కులస్తులకు బీసీ రిజర్వేషన్లు వర్తించేలా దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి 2008 డిసెంబర్ 20 వ తేదీన జీవో 62ను జారీ చేశారాన్నారు..ఈ జీవో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో వలే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా వర్తించేలా ప్రస్తుత ప్రభుత్వంపై వత్తిడి తీసుకు వచ్చి తూరుపు కాపు కులస్తులకు మేలు జరిగేలా నూతనంగా ఎన్నికైన సంఘాలు కృషి చేయాలన్నారు. తూరుపు కాపు కులస్తుల సంక్షేమానికి నూతనంగా ఎన్నికైన సంఘాలు సంఘసభ్యులతో పాటు, సంఘ పెద్దలందరి సలహాలు సూచనల మేరకు సంఘం అభివృద్దికి, యువత అభివృద్దికి, సమిష్టి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పార్టీలతో సంభందం లేకుండా తూరుపు కాపు కులస్తుల సంక్షేమానికి తానూ ఎప్పుడూ ముందుంటానని,సంఘ అభివృదికి తన సహకారం ఎప్పుడూ ఉంటందని గుడిదేశి శ్రీనివాసరావు పేర్కోన్నారు. కాగా తూరుపు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆ సంఘం పశ్చిమగోదావరి జిల్లా కోశాధికారి బంకా ప్రసాద్ పిలుపునిచ్చారు.ఏలూరు పట్టణ తూర్పుకాపుల విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం, యువత కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారంస్దానిక పవర్‌పేటలోని బోరోతు అచ్చియ్య కళ్యాణమండపంలో జరిగింది.నూతనంగా ఏర్పాటైన సంఘ సభ్యులచే మాజీ మంత్రి బత్స సత్యన్నారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశానికి బత్స సత్యన్నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా బంకా ప్రసాద్ మాట్లాడుతూ తూరుపు కాపు కులస్తులు ఎన్నో ఎళ్లుగా అభివృద్దిలో వెనుకంజలో ఉన్నారన్నారు.గత ప్రభుత్వ హయాంలో తూర్పు కాపు కులస్తులకు బీసీ రిజర్వేషన్లు వర్తించేలా అప్ప టి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జీవో 62ను జారీ చేశారాన్నారు..ఆ జీవో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో,మాదిరిగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా వర్తించేలా ప్రస్తుత ప్రభుత్వం అమలు చేసి, తూరుపు కాపు కులస్తులకు మేలు జరిగేలా నూతనంగా ఎన్నికైన సంఘాలు కృషి చేయాలన్నారు.ఈ సందర్బంగా నూతనంగా ఏర్పడిన సంఘాలకు, సంఘ సభ్యులకు తూర్పుకాపు కులస్తులందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తూరుపు కాపుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బలగం సేతుబంధన సీతారామ్, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు మెగాని అప్పారావు, జిల్లా కోశాధికారి బంకా ప్రసాద్, పట్టణ తూర్పుకాపు సంఘం ఉపాధ్యక్షులు అలజింగి శ్రీనివాసరావు,పిల్లా హరినారాయణ రావు,పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కలిశెట్టి బాలకృష్ణ భీమవరం మాజీ మున్సిఫల్ చైర్మన్ మెరగాని నారాయణమ్మ, మజ్జి సూర్యకాంతారావు,బంకా రామ్మెహన్ రావు తదితరులు పాల్గోన్నారు.



# తుర్లపాటీయం

ఆ లేఖ కటింగ్‌ను పారిస్‌లోని భారత రాయబార కార్యాలయం వారు రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్‌కు పంపించారు.

ఈ తరువాత కొంత కాలానికి సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయానికి కొన్ని రోజుల పాటు దక్షిణ భారతంలో గడపడానికి వచ్చిన రాష్ట్రపతి నారాయణన్ కార్యాలయం నుంచి ఒక రోజు మధ్యాహ్నం నాకు ఫోను వచ్చింది.

"రాష్ట్రపతిని రేపు కాని, ఎల్లుండి కాని ఉదయం 11 గంటలకు కలుసుకొనడం మీకు వీలవుతుందా?" అని రాష్ట్రపతి కార్యాలయాధికారి ప్రశ్నించేసరికి నాకు ఆశ్చర్యం కలిగింది. ఎందుకు?ఏమై ఉంటుంది?

"నేను ఎల్లుండి సంతోషంగా కలుస్తా"నని సమాధానమిచ్చాను. ఆ మరునాడే హైదరాబాద్ చేరుకోవాలంటే కొన్ని యిబ్బందులున్నాయి. అందువల్ల "ఎల్లుండి" అని చెప్పాను.

ఆ "ఎల్లుండి"రోజున ఉదయం 11 గంటలకు సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో శ్రీ కె.ఆర్. నారాయణన్‌ను కలుసుకున్నాను. ఆయన సాదరంగా పలకరించి, "లెమాండ్" తో నా ఉత్తర ప్రత్యుత్త రాలను గురించి ప్రస్తావించి, నాకు ధన్యవాదాలు చెప్పేసరికి నాకు ఆశ్చర్యం, ఆనందం కలిగాయి. అంతేకాక, "ఆంధ్రకేసరి" టంగుటూరి ప్రకాశంపైడాక్యుమెంటరీ తీస్తున్నామని చెప్పి, భారత ప్రభుత్వం నా వద్ద వున్న ప్రకాశం గారి ఫొటోలు, ఉత్తరాలను సేకరించిందని, కాని ఏళ్ళూ పూళ్ళూ గడిచినా ఏమీ కాలేదని, నేను తనకు రాసిన లేఖ విషయం ప్రస్తావించగా, ఆ విషయంలో తాను తీవ్రమైన చర్య తీసుకుంటున్నానని శ్రీ నారాయణన్ నాకు చెప్పారు. "మీకు "పద్మశ్రీ" అవార్డు వచ్చిందా? అని ఆయన అడిగారు. లేదు. 13 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో వున్నదని చెప్పాను.రాష్ట్రపతి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నాతో పాటు తీసుకు వెళ్ళిన "పద్మశ్రీ"కి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలను ఆయనకు చూపించాను. ఆయన వాటిని తనతో ఢిల్లీకి తీసకు వెళ్ళారు.

నాకు ఆయన చేతల మీదుగా ఢిల్లీ రాష్ట్రపతి భవన్‌లో 2002 మార్చిలో "పద్మశ్రీ" అవార్డు ప్రదానం చేసిన తరువాత కేంద్ర మంత్రి వర్గం కార్యదర్శి శ్రీ టి.ఆర్. ప్రసాద్ రాష్ట్రపతికి నన్ను పరిచయం చేస్తూ "శ్రీ తుర్లపాటి ప్రఖ్యాత పాత్రికేయుడు. తెలుగు పాత్రికేయులలో మొట్ట మొదటి "పద్మ శ్రీ" అవార్డు గ్రహీత అని పేర్కొన్నారు. గతంలో జరిగిన "లెమాండ్" ఉదంతం, ఆంధ్రకేసరి డాక్యుమెంటరీ విషయాలు జ్ఞాపకం పెట్టుకున్నారు కాబోలు. "తుర్లపాటి పాత్రికేయుడే కాదు, ఆయన లో ఇతర ప్రజ్ఞా విశేషాలుచాలా వున్నాయి." అని రాష్ట్రపతి నారాయణన్ వ్యాఖ్యానించారు!

అక్కడే వున్న ఉప రాష్ట్రపతి శ్రీ కృష్ణకాంత్‌తో "నేను రాసిన ప్రఖ్యాత పార్లమెంటేరియన్ శ్రీ తెన్నేటి విశ్వనాధం జీవిత చరిత్రను విశాఖపట్నంలో మీరు ఆవిష్కరించా"రని జ్ఞాపకం చేయగా, "ఆయనెక్కడ?మహామహుడు! అలాంటివారు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? అని వ్యాఖ్యానించారు.

చంద్రబాబాచిరంజీవి

1998 అక్టోబర్ 2వ తేదీన అప్పటి మెగా స్టార్ చిరంజీవి హైదరాబాద్‌లో "బ్లడ్ బ్యాంక్"ని ప్రారంభించారు. దాని ప్రారంభోత్సవానికి ఆ నాటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, ఇంకా హోం మంత్రి ఎ. మాధవరెడ్డి, ప్రసిద్ధ నటుడు శ్రీ మురళీమోహన్, ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ శివారెడ్డి ప్రభృతులు హాజరైనారు. నన్ను సభాధ్యక్షుడుగా శ్రీ చిరంజీవి ఆహ్వానించారు.

నేను రక్తదానం, నేత్రదానాల ఆవశ్యకతను వివరిస్తూ ప్రసంగిస్తుండగా, శ్రీ చంద్ర బాబు నాయుడు, శ్రీ చిరంజీవి తమలో తాము మాట్లాడుకుంటున్నారు. ఆ సమయంలో నేను శ్రీ చంద్రబాబు గురించి సభలో ప్రసంగిస్తున్నాను. నాకొక అలవాటు ఉంది. వేదికపై వున్న వారిలో నేను ఎవరిని గురించి మాట్లాడుతున్నానో వారే నా మాటలు వినకపోతే, నేను-వారిని ఉద్దేశించి, "నేను మాట్లాడేది మిమ్మల్ని గురించే, మీరు వినకపోతే ఎలా? అని వారి దృష్టిని వినమ్రంగానే ఆకర్షిస్తాను. ఆ రోజు కూడా అలాగే, ముఖ్యమంత్రిని, మెగాస్టార్‌ని నావైపు తిప్పుకున్నాను.

సభ ముగిసిన తరువాత చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లేబరేటరీని నాకు చూపించారు. ఇద్దరం కూర్చుని మాట్లాడుతుండగా, శ్రీ చిరంజీవే చంద్రబాబుతో తన సంభాషణను తీసుకు వచ్చారు. "మరేమీ లేదు. మీరు ఈ రోజు(అక్టోబరు 2) మహాత్మాగాంధి జయంతి మాత్రమేకాక, మరో మహామహుని జయంతి కూడా అన్నారు. ఆయన పేరుచెప్పండి!" అంటూ సభికులపై ప్రశ్నాస్త్రం వేశారు. ఆ లక్ష మంది ప్రేక్షకులలో ఎవరూ చెప్పలేక పోయారు. మీరు వెంటనే "మన ద్వితీయ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి" అన్నారు.

వెంటనేశ్రీ చంద్రాబాబు "ఇదేమిటి?లాల్‌బహదూర్ జయంతి కూడా ఈ రోజేనని ఈయన అంటున్నాడు. వాస్తవమేనా?" అని నన్ను ప్రశ్నించారు.

"మీరు ముఖ్యమంత్రి, ఒప్ప రాజకీయవేత్త. ఈ రోజులు లాల్ బహదూర్ జయంతి అవునో కాదో మీకు తెలియనిదే, సినీ నటుడ్ని నాకేమి తెలుస్తుంది.?"" అన్నాను. మా సంభాషణ అంతకంటే మరేమీ లేదు. దానికి మీరు మమ్మల్ని కోప్పడ్డారు!" అని శ్రీ చిరంజీవి నవ్వుతూ అన్నారు.

అంతకు పూర్వం అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు తన స్వగ్రామమైన నిమ్మకూరులో ఒక సభలో ప్రసంగిస్తూ "మహాత్మాగాంధీ జయంతి అయిన అక్టోబరు 4వ తేదీన అని అన్నారు." "అక్టోబరు 4 కాదు, 2 తేదీ" అని సభలోని విద్యార్థులు సవరించారు. "ప్రమాదోధీమతామపి" అన్నట్లు పొరపాటు ఎవరికైనా తప్పదు. ఎవ్వరూ సర్వజ్ఞులు కాదు. కాలేరు కూడా. అయితే రాజకీయ రంగంలోఉన్నవారం, ప్రజల మధ్యకు వచ్చే వారు కొన్ని ప్రాథమిక విషయాలు తెలుసుకుని ఉండటం అవసరం. లేకపోతే నలుగురిలోనగు బాటుకు గురికావలసి వస్తుంది కదా!



"ఆంధ్ర కేసరి" జన్మ దినోత్సవం : గ్రామ స్వరాజ్య దినోత్సవం

"ఆంధ్రకేసరి" శ్రీ టంగుటూరి ప్రకాశం ఆంధ్రదేశంలో గ్రామ పంచాయతీ రాజ్యాన్ని నెలకొల్పడానికి ఎనలేని కృషి చేశారు. ఒక విధంగా మహాత్మాగాంధీ లక్ష్యమైన రామరాజ్యానికి ఇది మరో పేరు అని చెప్పవచ్చు. గ్రామీణ సౌభాగ్యం పెంపుదలకు,పల్లెసీమలు పాడి పంటలతో కళకళలాడదానికి ఆయన ఎంతో కృషి చేశారు. అయితే, ఆయన కృషి మధ్య దళారీలకు, మిల్లర్లకు, పెట్టుబడి దారులకు కన్నెర్ర అయ్యింది. ఆయనను అందరూ కలిసికట్టుగా 1946లో మద్రాసు ముఖ్యమంత్రిత్వం నుంచి తొలగించారు. అంతేకాదు 1953లో ఆయన తిరిగి ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి అయినప్పుడు మద్య నిషేధాన్ని తొలగించడానికి ఒప్పుకోనందున, అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం పెట్టి,ఒక్క ఓటు తేడాతో ఆయనను ముఖ్యమంత్రిత్వం నుంచి తప్పించారు.

చాంద్రమానేన శ్రీ మన్మధనామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

2016 జనవరి 15 నుంచి ఫిబ్రవరి 15 వరకు

**అన్ని రాశులవారు వయస్సు బట్టి చూసుకోవాలి**

**7 నుంచి 13** వయస్సు వారికి ధైర్యసాహసాలు కలిగి ఉంటారు. గట్టిగా చెబితే సెన్సిటివ్ లేదా మొండితనం,కుటుంబ ( అంతర్గత) సమస్యలతో పట్టించుకోలేని పరిస్థితి. రాహు,కేతు, శనికి శాంతులు చేసుకోవడం మంచిది. దక్షిణామూర్తి పూజ శుభ ఫలితాలిస్తుంది.

**14–20** సంవత్సరాలు వయస్సున్న వారికి మొండితనం, పట్టుదల ఎక్కువగా ఉంటుంది. తల్లిదండ్రుల కంటె ఎక్కువ స్థానంలో ఉండాలని శ్రద్ధాభక్తిలతో జీవితం సాధించటానికి తహతహలాడతారు. సర్వప్రపంచజ్ఞానంతో భవిష్యత్‌ను గమనించి ముందుకు సాగుతారు. రవి, బుధ, శనికి శాంతులు చేసుకోవడం మంచిది.

**21–26** సంవత్సరాలున్నవారికి అనేక రకములైన భవ్యత్ కోరికలతో ముందు చూపుతో శారీరక ధృఢత్వం, ధైర్యసాహ సాలు, ఆత్మస్థైర్యాలతో అనేక అవరోధాలను ఎదిరించి తల్లిదండ్రుల సహకారం అందుబాటులో లేకున్న భవిష్యత్‌ను ముందుగా ఊహించి సమయానుకూల ప్రవర్తనతో స్త్రీమూర్తుల సహకారంతో ముందుకు వెళతారు. రాహు,కేతు, శనికి శాంతులు చేసుకొనుట మంచిది.

**27–33** సంవత్సరాలు వయస్సున్న వారికి ఆందోళన, ఆతురత, తత్తరపాటు, అవమానాలు, అపనిందలు, పబ్లిక్ రిలేషన్స్ అధిక ˜మవడంతో ఆలోచనలు బలహీనంగా ఉన్నా అంతర్గత ఆత్మస్థై ర్యంతో ముందుకు సాగుతారు. అనుకోకుండా వివాహసంబం ధాలు కుదురుతాయి. శత్రు, రుణ,రోగములు తగ్గుటంతో సంతోషంగా ఉంటారు.

**33–39** సంవత్సరాలున్న వారికి కుటుంబజీవన పోరాటం పొరసంబంధాల వల్ల, శారీరక అలసటవల్ల అంతర్గత సన్యాసంతో రాజయోగంగా జీవితం సాగుతుంది. గ్రహం, వాహనం, తల్లితండ్రుల సమస్యలు ఉండవచ్చు. ప్రతివిషయంలో భాద్యతలు తీసుకొని మొండిగా జీవితం సాగించడాని శని, రాహు, కేతు, శాంతులు చేసుకోవాలి.

**39–45** వయస్సున్న వారికి పిల్లల భవిష్యత్ ఉచ్ఛస్థితిలో ఉండుటకు అందునా స్త్రీ సంతానం కొరకు ఎక్కువ కష్టపడతారు. కుంటుంబకలహాలు ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు భాద్యతలు వహించి కృషిచేస్తారు. స్త్రీలు ప్రధాన పాత్ర పోషిస్తారు. రాహు, కేతుకు శాంతి పూజ చేసిన దు:ఖము తొలగును.

**46–52** వయస్సున్న వారికి ప్రతివిషయంలో ముందుకు సాగుతారు. సర్వసుఖసౌఖ్యం కొరకు కష్టపడతారు. స్త్రీలు, ప్రధాన పాత్ర పోషిస్తారు. పురుషులు సహకారులు సంతానం విషయంలో ఆందోళన ఉండును. మొత్తం మీద స్త్రీలు, పురుషులకు అంతర్గత సంతృప్తితో జీవితంలో ముందుకు సాగుదురు. తండ్రి, ఆర్థిక, వ్యవహారాలు ఆందోళన ఉండును.

**5 2 - 5 8** సంవత్సరాలు వయస్సున్న వారు గృహ, వాహనం, తల్లి, తండ్రులు, సర్వసుఖముల యందు కుటుంబ వ్యవస్థలో శారీరక మానసిక టెన్షన్లు, శతృక్షేత్రంలో జీవితం సాగుతున్నట్లు ఉంటుంది. స్త్రీలకు జీవన పోరాటంలో కొంతగెలుపు ఓదార్పు ఉంటుంది. స్త్రీపురుషులు ఒకరికి ఒకరు అర్థం చేసుకున్నట్లయితే కుటుంబ వ్యవస్థలో అభివృద్ధి ఉంటుంది. స్త్రీలు సర్వప్రపంచ జ్ఞానులుగా అలోచనలు ఉంటాయి. నవగ్రహ దోష శాంతులు జరపటం మంచిది.

**58–65** వయస్సువారికి మరీ ముఖ్యంగా స్త్రీలది ప్రధాన పాత్ర అవుతుంది. పురుషుల పాత్ర తగ్గుతుంది. ప్రతివిషయంలో ముందుచూపుతో జీవిత అనుభవాలతో నేర్చిన ప్రపంచ జ్ఞానంతో స్త్రీమూర్తులు కుటుంబమును సరిదిద్దగలరు. స్త్రీపురుషులు ఒకరికి ఒకరు సహకరించు కుంటారు. కుటుంబంలో సంతానం విషయంలో చికాకులు అవమానాలు ఉంటాయి.

**65–72** వయస్సున్న వారికి ఆందోళన, ఆతురత, తత్తరపాటు నిర్ణయాలు మాటలతో చెలామణి అవుతారు. పైకి గాంభీర్యంగా ఉన్నప్పటికీ ఏదో శత్రుక్షేత్రంలో ఉన్నమాన్నట్లు ఉంటారు. అంతర్గత ఆత్మస్థైర్యంతో ప్రతివిషయం వ్యవహారాలు సరిదిద్దుతారు. పోరాట జీవనం సాగించుట దైవ బలంతో అంతర్గత ప్రజాసంబంధాలు వ్యవహారాలు సరిదిద్దుట, ఆలోచనలతో సతమతం అవ్వుతూ మెదడు పవర్ తగ్గినా మొండిగా బలమును తెచ్చుకొని జీవన పోరాటం చేయాలి.

**ఆకుల వేణునాథ్ సిద్ధాంతి,**
cell : 9032450197

## పండగ నవ్వింది... పల్లె ఏడ్చింది...

*(మొదటి పేజీ తరువాయి)....* సైతం వరుసగా సెలవులు రావడంతో బస్సులు, రైళ్ళు, సొంత వాహనాల్లో సుమారు 16 లక్షల మందికిపైగా పల్లెలకు తరలి వెళ్ళారు. టీఎస్ ఆర్టీసీ, ఏపీఎస్ ఆర్టీసీ మధ్య సమన్వయం లోపం కారణంగా రద్దీకి అనుగుణంగా బస్సులను నడపలేక పోయారు. రెండు ఆర్టీసి సంస్థలు పండు సందర్భంగా స్పెషల్ బస్సుల్లో 50 శాతం అదనపు చార్జీలు వసూలు చేసిన అరకొర బస్సులే నడపడంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రైవేటు బస్సులు రెట్టింపు చార్జీలు గుంజుతూ ప్రయాణీకుల జేబుల్ని గుల్ల చేశాయి. మూడు నాలుగు రోజులుగా రైళ్ళు, ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు కిటకిటలాడటంతో చాలా మంది ట్యాక్సీలు, మ్యాక్సీ క్యాబ్‌లు, టాటా ఏస్ వాహనాలు, సొంత కార్లవైపు మొగ్గుచూపారు. రైళ్ళల్లో రిజర్వేషన్‌లు లభించకపోవడంతో చాలా మంది ప్యాసింజర్ రైళ్ళల్లో బయల్దేరారు. జనరల్ బోగీల్లో నిలుచునేందుకు కూడా చోటు లభించక నరకం చవిచూశారు. పిల్లలు,పెద్దలు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విజయవాడ, విశాఫట్నం, అమలాపురం, కాకినాడ, తిరుపతి, కర్నూలు, కడప, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి ప్రాంతాలకు ప్రజలు పెద్దఎత్తున తరలి వెళ్ళారు,

## ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓటమి..

**బ్రిస్బేన్ :** కొత్త సంవత్సరంలో ఆస్ట్రేలియా పర్యటిస్తున్న భారత్‌కు ఓటములు ఎదురవుతున్నాయి. ఆ జట్టుతో శుక్రవారం జరిగిన రెండు వన్డేల్లోనూ పర్యాటక జట్టు ఓడిపోయింది. పెర్త్‌లో జరిగిన మొదటి వన్డేలో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన ఇచ్చినా, అతిథ్య జట్టు అలవోకగా లక్ష్యాన్ని ఛేధించింది. ఈ క్రమంలో రెండో వన్డేలోనూ రోహిత్ శర్మ సెంచరీ చేసినా ఏడు వికెట్ల తేడాతో మ్యాచ్‌ను చేజార్చుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ జట్టులో ఓపెనర్ రోహిత్ శర్మ 124 పరుగులు (127 బంతుల్లో 11 ఫోర్లు, మూడు సిక్స్‌లు) అద్భుత ఫామ్‌ను కొనసాగించాడు. దీంతో టీమిండియా 8 వికెట్ల నష్టానికి 308 పరుగులు చేసింది. లక్ష్య చేధనలో భాగంగా ధాటిగా బ్యాటింగ్ ఆరంభించిన ఆస్ట్రేలియా ఓపెనర్లు అరోన్ ఫించ్ 71 పరుగులు (81 బంతుల్లో 7 ఫోర్లు, ఒక సిక్స్), మార్ష్ 71 పరుగులు (81 బంతుల్లో 5 ఫోర్లు) రాణించి తొలి వికెట్‌కు 24.5 ఓవర్లలో 145 పరుగుల భాగస్వామ్యం సాధించారు. వీరి నిష్క్రమణ తర్వాత స్టీవ్ స్మిత్ 49 పరుగులు, జార్జ్ బెయిలీ అజేయంగా 76 పరుగులు చేయడంతో ఆసీస్ 6 బంతులు మిగిలి ఉండగానే 3 వికెట్లు కోల్పోయి 309 పరుగులు సాధించింది. ఈ విజయంతో ఐదు వన్డేల సిరీస్‌లో ఆసీస్ 2–0తో ఆధిక్యం సాధించింది. మూడో వన్డే మెల్‌బోర్న్‌లో జనవరి 17న జరుగుతుంది.




## సమస్యలపై స్పందించండి!

**మీరు రాజధాని ప్రాంత వాసులా?**

**కొత్త రాజధాని 'అమరావతి'లో అనేక సమస్యలు మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాయా? వాటికి తగిన పరిష్కారం మీకు లభించడం లేదా? అయితే మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారాన్ని అందించడానికి సిద్ధమైంది**

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
రాజధాని వార్తలు

**దీనికి మీరు చేయవలసింది**

**మీరు ఎదుర్కొంటున్న సమస్యను సంక్షిప్తంగా ఒక కాగితంపై రాయండి దానికి ఎలాంటి పరిష్కారం కోరుకుంటున్నారో వివరించండి, దానిని మాకు అందించండి పత్రికలో ప్రచురిస్తాం.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం! మీ ఫొటో, చిరునామా, సెల్ నెంబరు ఇవ్వండి ..మర్చిపోకండి సుమా! వెంటనే స్పందించండి : వివరాలకు**

**రాజధాని వార్తలు**
**6-45/1, రాయపూడి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్ : 522237**
**ఫోన్ నెం. 9440662699**
info@rajadhanivartalu.com

# రాజధాని అమరావతికి సీఎన్‌జీ రైళ్లు




**రావా ప్రతినిధి, గుంటూరు :** ఎకో ఫ్రెండ్లీగా ఉండే కంప్రెస్డ్ నాచురల్ గ్యాస్ (సీఎన్‌జీ) రైళ్లను రాజధాని అమరావతికి నడపాలని రైల్ల శాఖ నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇంకా పూర్తిస్థాయి రాజధాని నిర్మాణం కాకపోవడంతో ప్రస్తుత అవసరాలకు ఈ రైళ్లకు సబర్బన్ సర్వీసులుగా నడిపితే పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని రైల్వేశాఖ భావిస్తోంది. రాజధానిలో ప్రజారవాణా వ్యవస్థలో భాగంగా రహదారులతోపాటు రైలు మార్గాలు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) నిర్ణయించింది. రైలు సర్వీసుల పరంగా మెట్రోతోపాటు సబర్బన్ రైళ్లు, హైస్పీడ్ రైళ్ల ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ0 నివేదికను సమర్పించే బాధ్యతను అప్పగించింది. అలాగే రైల్వేశాఖ కూడ రాజధానిని దేవంలోని వివిధ ప్రాంతాలతో అనుసంధానం చేసేందుకు సర్వేచేసి రైల్వేశాఖకు అందజేసింది. ఇటీవల ఎంపీల సమావేశంలో పాల్గన్న రైల్వే జీం రవీంద్రగుప్తా రాజధాని దేశంలోని ఇతర ప్రాంతాలకు అనుసంధానం చేసే విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు చేసే సూచనలు, సలహాలను బోర్డు దృష్టికి తీసుకెలతామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాజధానిలో నిర్మాణాలు ఇంకా ప్రారంభం కానందున ఆయ్యాతిపాదిత ప్రాంతాల్లో నూతన రైలు మార్గాలను నిర్మించడానికి ముందు ప్రస్తుత అవసరాకు ప్రాధాన్యత ఇవ్వాలని రైల్వే అధికారులు భావిస్తున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విజయవాడ, గుంటూరు, తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా ప్రస్తుతం ఉన్న మార్గాల్లో ఎలక్ట్రికల& మల్టిపుల్ యూనిట్లు (డీఈఎంయూ) లతో పాటు సీఎన్‌జీ రైళ్లను నడపడమే ఉత్తమమని రైల్వే అధికారులు భావిస్తున్నారు. రాజధాని స్వరూపం వచ్చేందుకు 5 నుంచి 10సంవత్సరాలు పడుతుందని, ఈ లోపు ఈ రైళ్లను నడిపే విధంగా బోర్డుకు పంపిన సర్వే నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

కాలుష్య రహితంగా ఉండటానికి డీజిల్ వాడకాన్ని తగ్గిస్తూ పర్యావరణ పరిరక్షణకు రైల్వే శాఖ ప్రాధాన్యతను ఇస్తూ గత ఏడాది సీఎన్‌జీ రైళ్లను ప్రవేశ పెట్టింది. తొలిరైలును హర్యాణాలో రైల్వేశాఖ మంత్రి సురేష్ ప్రభు ప్రారంభించారు. దేశంలో ఇప్పటికే పలు మార్గాలు ఇంకా విద్యుద్దీకరన జరగకపోవడంతో డీజిల్ ఇంజన్లతో సరకు రవాణా, ప్రయాణీకుల రైళ్లను నడుపుతున్నారు. అయితే డీజిల్ వాడకం వల్ల కార్బన్‌డయాక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, మీథేన్‌లు వెలువడి వాతావరణం కలుషిత మైపోతోందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో సీఎన్జ వాడకాన్ని రైల్వేశాక ప్రారంబించింది. ఇందులో భాగంగా చెన్నైలో ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఈ రైలు కోచ్‌లను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేశారు. రాజధాని రైల్వే లింకేజిలో భాగంగ ఈ రైళ్లను నడిపే విషయాన్ని కూడా బోర్డుకు అందచేసినట్లు రైల్వే ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. బోర్డునుంచి అనుమతి రాగానే చెన్నై నుంచి రాక్‌లను రప్పించి వివిధ మార్గాల్లో నడిపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బోర్డు త్వరలనే ఒక ర్యాక్ (బోగీల సముదాయం) గుంటూరు డివిజన్‌కు కెటాయించే అవకాశం ఉందన్నారు. అమరావతికి అత్యంత సమీపంలో ఉన్న గుంటూరు కేంద్రంగా సీఎన్‌జీ రైళ్లను నిర్వహించే అలోచన లో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. గుంటూరు – నరసరావుపేట – వినుకొండ మార్గంలో గుంటూరు – సత్తెనపల్లి – మాచెర్ల గుంటూరు – తెనాలి – రేపల్లె మార్గాల్లో ప్యాసింజర్‌రైళ్ల స్థానంలో వీటిని ఏర్పాటు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అలాగే మరిన్ని ర్యాక్‌లు సమకూరినట్లయితే భవిష్యత్‌లో గుంటూరు – విజయవాడ – తెనాలి మధ్య సర్క్యులర్ రైళ్లుగా కూడా వీటిని నడిపే ఆలోచన ఉన్నట్లు అధికారి పేర్కొన్నారు.

## ప్రధానికి మంచి సలహాదారులు అవసరం

### : సీ.ఎన్.రావు



**ఢిల్లీ :** ప్రధాని నరేంద్రమోడీ కి సరైన శాస్త్రీయ సలహాదారులు అవసరమని భారత రత్న అవార్డు గ్రహీత ప్రముఖ శాస్త్రవేత్త సీఎన్ రావు అన్నారు. స్పష్టమైన లక్ష్యాలుంటే మషన్ మోడ్ ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించాలని సూచించారు. మోడీ శాస్త్రీయ విధానంతోపాటు మతం , అసహనం, మదర్ థెరీస్సా దైవత్వం అంశాలపై ఆయన పలు విషయాలు తెలిపారు. ప్రధానికి పనిచేయాలనే తపన ఉందని, మంచిసలహాలు స్వీకరిస్తారని ఆయనతో మాట్లాడినవారికి ఆయన పనిచేసే వారని అంటారని ఆయన తెలిపారు. చాల మంది ప్రధానులకు సలహాదారుడుగా ఉన్న ఆయన ఏ ఒక్క వ్యక్తీ లేదా మంత్రిత్వశాఖ గాని సైన్స్ లేదా సమాజానికి సంబంధించన విస్తృత సమస్యలను పరిష్కరించలేరని, మిగతా ప్రపంచంలో పోటీ పడుతూనే సైన్స్‌ను ఉపయోగించి ప్రధానమైన పేదరికం సమస్యను పరిష్కరించాల్సి ఉందన్నారు. సరైన సలహాలను తీసుకుంటారని, సలహాలిచ్చేందుకు సరైన వ్యక్తులను ఆయన ఎంపిక చేసుకుంటారని నేను ఆశిస్తున్నానన్నారు. ప్రధాని మంచి రీసెర్చ్‌సంస్థలకు ఆయన కనీస నిధులను అందించడం ద్వారా సహాయపడాలని, కనీసం రూ. 10 నుంచి 20కోట్లు కూడా నిలిపివేయడం సరైన పద్ధతికాదని సీఎస్‌రావు అన్నారు. సాధారణ శాస్త్రీయ పరిశోధనలకు వ్యాధులు, కొత్త ఇంధన సాంకేతికత, అధునాతన వస్తువులు– మోడీ పెద్దఎత్తున నిధులు అందించాలి. మోడీకి కచ్చితమైన లక్ష్యాలుంటే మిషన్ హెడ్ విధానంలో పనిచేయాల్సి ఉందన్నారు. నాణ్యతగల విత్తనాలు, సురక్షిత త్రాగునీరు, మలేరియాను నిరోధించడం వంటి వాటిపై కృషి చేయాలన్నారు. మథర్ థెరెస్సాకు దైవత్వం ఇవ్వడం పై అభిప్రాయాన్ని అడగ్గా పోప్ చర్చిద్వారా నిర్ణయించడంతో, చర్చి ఆమెను దైవత్వం గలవారిగా గుర్తించిందన్నారు. భారత్‌లోమతానికి, విశ్వాసానికి మధ్య సైన్స్‌కు మూఢనమ్మకాలకు మధ్య గందరగోళం ఉందన్నారు. సైన్స్‌లో భౌతిక శాస్త్ర సూత్రాల విషయంలో నమ్మకాలు కలిగి ఉండాల్సినట్టుగానే ప్రతి ఒక్కరికీ ఏదో ఒక విషయంలో విశ్వాసం ఉంటుంది. కొందరు తత్వశాస్త్రంలో లేదా దేవుడిలో విశ్వాసం ఉంచుతారు. వ్యతిరేకించడానికి నావద్ద ఏమి లేదు. అయితే నమ్మకాలు మూఢనమ్మకాలగా దారి తీయకూడదని ఆయన తెలిపారు. మతాన్ని మతంగానే చూడాలిలని సీఎస్‌రావు తెలిపారు. మతాన్ని, సైన్స్‌ను కలపకూడదు. భారత్ విరుద్ధ అంశాలను చూస్తోందని, విప్లవాత్మకంగా వ్యవహరించే సమయంలో మీ అంతట తీవ్రమైన అసహనం గలవారిగా మారిపోతున్నారన్నారు. ఏవిషయమైనా మనం సమతూకం కలిగి ఉండాలి. దేశం అసహనంగా మారడం లేదు. సమాజంలో కొంత అసహనం ఉంది. అదృష్టవశాత్తు భారతీయుల్లో అత్యధికులు సహనం గలవారు అని సీఎస్ రావు పేర్కొన్నారు.

## గణతంత్ర పరేడ్‌లో ఫ్రాన్స్ సైన్యం

**న్యూఢిల్లీ :** దేశరాజధాని ఢిల్లీల జరగబోయే గణతంత్ర దినోత్సవం పరేడ్‌లో తొలిసారిగా ఓ విదేశీ సైనిక దళం పాల్గన నుంది. ఈ ఏడాది ఫ్రాన్స్ అధ్యక్షుడు హోలాండ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో ఆ దేశ సైనికాదళం భారతి దళంతో పాటు పరేడ్‌లో పాల్గంటోంది. ఫ్రాన్స్‌కు చెందిన 35వ ఇన్‌ఫాంట్రీ రెజిమెంట్‌దళం అప్పటికే ఢిల్లీ చేరుకుంది. 56 మంది ఫ్రాన్స్ సైనికులు భారత సైనికులతోకలసి పరేడ్ రిహార్సల్స్ ప్రారంభించారు.

## రిపబ్లిక్ డేపై సీఎస్ సమావేశం

**హైదరాబాద్ :** రిపబ్లిక్ దినోత్సవ ఏర్పాట్లపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్. కృష్ణారావు బుధవారం సచివాలయంలోని తన చాంబర్‌లో సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల కార్యదర్శులు, శాఖాధికారులు, ఇతర అధికారులు పాల్గన్నారు. ఈ నెల 26వ తేదీన రిపబ్లిక్ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో నిర్వహిస్తున్న విషయం విదితమే. విజయవాడలో మున్సిపల్ స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ప్రజానీకానికి ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని, ఎక్కడ ఎలాంటి అసౌకర్యానికి తావు లేకుండా చేయాలని అధికారులను ప్రధాని కార్యదర్శి ఆదేశించారు. ఈ సమావేశంలో కృష్ణా జిల్లా కలెక్టర్ ఎ.బాబు విజయవాడ నగర పోలీసు కమిషనర్ డి. గౌతం సవాంగ్ ప్రభృతులు పాల్గన్నారు.

### నగరపాలక సంస్థ ఉర్దూ మీడియం

## విద్యార్థులకు క్విజ్ పోటీలు

**రావాప్రతినిధి, విజయవాడ :** విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో దాగిఉన్న సామర్థ్యం బయట పడుతుందని, దీని వల్ల ప్రపంచంలోని విషయాలపై అవగామన పెరుగుతుందని నగర పాలక సంస్థ విద్యా, సాంస్కృతిక కమిటీ చైర్మన్ షేక్ నజీర్ హుస్సేన్ పేర్కొన్నారు. 20వ డివిజన్‌లోని ఏపీజే అబ్దుల్ కలాం నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించిన అనంతరం జరిగిన సభలో హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గని ప్రసంగించారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ వాజిద్ అధ్యక్షత వహించారు. మరో ముఖ్య అతిథిగా పాల్గన్న నగరపాలక సంస్థ విద్యాశాఖాధికారి కె.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని హైస్కూళ్లలో ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించారని విద్యార్థులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరపాలక సంస్థ పాఠశాలలు సూపర్‌వైజర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేసేందుకు, విద్యార్థులలో విజ్ఞానాన్ని, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్విజ్ పోటీల కోఆర్డినేటర్ లబ్బీపేట ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఎస్ ఇమాంబాషా, అరండల్ పేట పాఠశాల ప్రధానోపాధ్యాయిని షేక్ మహీరున్నీసా బేగం, మెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గన్నారు. అనంతరం విజేతలకు సరిఫికెట్లు అందజేశారు.

## సామాజిక అవసరాలు తీర్చేందుకే జన్మభూమి

### శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు



**రావాప్రతినిధి, రాజుపాలెం :** ప్రజలందరి సామాజిక అవసరాలు గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడమే జన్మభూమి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని శాసనభ స్పీకర్ డాక్టర్.కోడెల శివప్రసాదరావు అన్నారు. గత గురువారం రాజుపాలెం మండలం చౌటపాపాయి పాలెం, నకరికల్లు మండలం తిమ్మాపురం, రొంపిచర్ల మండలం ఆరేపల్లి, రామిరెడ్డిపాలెం గ్రామంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గన్నారు. ఈ సందర్భంగా చౌటపాపాయిపాలెంలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ మాట్లాడుతూ స్పీకర్ ప్రసంగిస్తూ గ్రామంతో పాటు పులిచింతల పునరావాస రగామాలనింటి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో 290 మందికి మరుగుదొడ్లు మంజూరు చేశామని, ఇంకా మరుగుదొడ్లు లేని వారు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని కోరారు. స్వాతంత్ర్య వచ్చి 68 ఏళ్లు అయినా నేటికీ మహిళలు చెంబు తీసుకుని బహిర్భూమికి వెళ్లాల్సి రావడం బాధాకరమన్నారు. ఇది మనందరికీ అవమానమని చెప్పారు. మరుగుదొడ్లు లేకపోవడం వల్ల గాలి, నీరు కలుషితమై వ్యాధులు వస్తాయన్నారు. ఆడపిల్లల ఆత్మగౌరవంతో పాటు ప్రజలంతా ఆరోగ్యం కూడా దీనితో ముడిపడి ఉందన్నారు. ప్రభుత్వం 15 వేలు రూపాయలు మంజూరు చేస్తుందని ప్రతి ఊరిలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించు కుని వాటిని వాడుకోవాలని కోరారు.

గ్రామంలో దళిత, బీసీ కాలనీల్లో 20 లక్షలతో సిమెంటు రోడ్లు నిర్మిస్తామని, శ్మశానం అభివృద్ధికి 4.80 లక్షలు రూపాయలు మంజూరు చేశామని స్పీకర్ తెలిపారు. రాజుపాలెంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం భవనం నిర్మాణానికి మూడున్నర ఎకరాల స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రైతులు తమ ఉత్పత్తులను గిట్టుబాటు ధర లేనప్పుడు మార్కెట్ కమిటీ గోడౌన్‌లో భద్రపరచుకుని మంచి ధర వచ్చినపుడు అమ్ముకోవాలని సూచించారు. తిమ్మాపురంలో జరిగిన సభలో స్పీకర్ మాట్లాడుతూ ఇది పేదలు ఉన్న గ్రామమని, గ్రామంలో అన్ని సౌకర్యాలు ఏర్పడి ప్రజలందరూ సంతోషంగా ఉండే వరకు వెన్నంటి ఉంటానని భరోసా ఇచ్చారు. పేదవారికి ఎంత సహకారమైనా అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇళ్లు లేని వారందరికీ 2.75 లక్షల రూపాయల ఖర్చుతో సౌకర్యవంతమైన ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. ఊర చెరువుల అభివృద్ధి చేసుకుంటే ఊరంతా బాగుపడుతుందని, వర్షపునీరు చెరువులు నిల్వ చేసుకుంటే భూగర్భజలాలు వృద్ధి చెందుతాయని, మనుషులు, పశువులకు తాగేనీటి కొరత తీరుతుందని చెప్పారు.గ్రామంలోని తాగునీటి పథకం పైప్‌లైన్లు అద్దంకి–నార్కెట్‌పల్లి రోడ్డు విస్తరణ పనుల సందర్భంగా తొలగించినప్పటికీ ఇప్పటివరకు తిరిగి ఏర్పాటు చేయలేదని గ్రామస్తులు స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. కోడెల స్పందిస్తూ.. కాంట్రాక్టర్‌ను పిలిపించి మాట్లాడి నెలరోజుల్లో పైపులైన్‌ను పునరుద్ధరించాలని ఆర్‌డీఓ శ్రీనివాసరావును ఆదేశించారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో 150 స్వశానాలను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రతిగ్రామంలో స్మశానాలు అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, గ్రామస్తులు విరాళాలు ఇవ్వాలని, పేదలు శ్రమదానం చేయాలని సూచించారు. నర్సింగపాడు నుంచి శ్రీణవాసనగర్‌వరకు రోడ్డు నిర్మించడానికి గల అవకాశాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాయంత్రం రొంపిచర్ల మండలం ఆరేపల్లిలో జరిగిన సభలో స్పీకర్ మాట్లాడారు.

## కొత్తగా నాలుగు వైద్య కళాశాలలకు అనుమతి

### అఫిలియేషన్ మంజూరు చేసిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ




**రావాప్రతినిధి, హైదరాబాద్ :** రాష్ట్రంలో కొత్తగా నాలుగు వైద్య కళాశాలలు ఏర్పాటు కానున్నాయి. ఇవన్నీ ప్రైవేటు వైద్య కళాశాలలే. వీటికి వావాల్సిన ఎసెన్షియాలిటీ ధ్రువీకరణ పత్రాలను రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నెలల క్రితమే మంజూరు చేయగా, తాజాగా ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం అనుబంధ గుర్తింపు (అఫిలియేషన్)ను మంజూరు చేసింది. వీటిలో చిత్తూరు జిల్లాలో రెండు, విశాఖపట్టణం జిల్లాలో ఒకటి, కృష్ణాజిల్లాలో ఒక కళాశాల ఉంది. ఒక్కో కళాశాలకు గరిష్ఠంగా 150 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున అనుమతి అలభించింది. అయితే వీటిని భారతీయ వైద్య మండలి (ఎంసీఐ) బృందం పరిశీలించి అనుమతించాల్సి ఉంది. నాలుగు కొత్త కళాశాలల వల్ల రాష్ట్రంలో 600 ఎంబీబీఎస్ సీట్లు రానున్నాయి.

ప్రభుత్వాస్పత్రి లీజుతో అపోలోకు అనుమతి రెండు మాసాల క్రితం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిని లీజుకు తీసుకోవడంతో అపోలో యాజమాన్యం జాక్‌పాట్ కొట్టినట్టయింది. తాజాగా ప్రభుత్వం ఎపెన్షియాలిటీ ధ్రువపత్రాల్ని మంజూరు చేయడంతో పాటు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అఫిలియేషన్ కూడా ఇచ్చింది. దీంతో 2016–17 సంవత్సరం నుంచి 150 ఎంబీబీఎస్ సీట్లకు అనుమతి లభించింది.

## సొంతూరులో సంక్రాంతి జరుపుకున్న చంద్రబాబు

**అమరావతి :** టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలంలోని తన సొంతూరు నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలకు హాజరయ్యారు. శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆయన కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాగా, గురువారం రాత్రికే నారావారిపల్లెకు చేరుకున్న చంద్రబాబు శుక్రవారం ఇంటి నుంచి బయటకు వచ్చారు. నారావారిపల్లెలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందరరేగా చంద్రబాబు కుటుంబ సభ్యులంతా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా సంక్రాంతి సంబరాల్లో చంద్రబాబు బావమరిది, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పంచెకట్టుతో అందరినీ ఆకట్టుకున్నారు. గ్రామంలోని ప్రజలతో చంద్రబాబు కుటుంబ సభ్యులు సరదాగా గడిపారు. చంద్రబాబునాయుడు అక్కడ గాలిపటాలను ఎగురవేశారు.










## క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
**దాదా : 9441754056, రాయపూడి**
**వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.**
**ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు**
**ఎస్. రామోహనరావు : 8801933160, మందడం.**

**దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్**
**& జిరాక్స్ తీయబడును**
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
**కౌసర్ : 9989035143, రాయపూడి.**

**ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్**
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
**షేక్ జానీ, సెల్ : 9948450791**

**వివాహ బంధం**
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
**షేఖ్ జానీ : 9985394613**
అయ్యప్పనగర్, విజయవాడ.

**REALESTATE**

అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి 9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

నవ్యాధ్రరాజధాని అమరావతి సీడ్ క్యాపిటల్ రింగులో ల్యాండుపూలింగ్‌లో ఇచ్చిన జరీబు పొలం 40 సెంట్లు కలదు. సంప్రదించండి 9440662699
Google Co-ordinates
16.561657, 80.476594

**రేమండ్ టైలర్స్**
మెయిన్ బజారు, తుళ్ళూరు

**చంద్రిక ట్రేడర్స్**
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : **9908073516**

**కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్**
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : **97040748420**

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత



భారత దేశంలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రతి ఏడాది జనవరిలో నిర్వహిస్తారు. ఈ ఏడాది జనవరి 11 నుంచి 17 వరకు నిర్వహించారు. ప్రజలు రహదారులపై సురక్షితంగా ఎలా ప్రయాణించాలనే అంశంపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా ఈ వారోత్సవాలను జరుపుతుంటారు. నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్సీ) ఈ వారోత్సవాలను నిర్వహిస్తుంది. ఎన్ఎస్సీ ఒక స్వతంత్ర సంస్థ. ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వం ఈ సంస్థను నియమించింది. ప్రజారోగ్యం, పర్యావరణం అంశాలను కూడా ఇది చూస్తుంది. భారత దేశంలో రహదారులపై ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడటం ప్రభుత్వానికి తీవ్రమైన ఆందోళన కలిగించే విషయంగా మారింది. ఎన్ఎస్సీ అధ్యయనం మేరకు ఒక్క 2012 సంవత్సరంలోనే 139,000 మంది రోడ్డు ప్రమాదంలో మరణించారు. ప్రపంచ వ్యాప్తంగా పోలిస్తే భారత దేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారు 10 శాతం మంది ఉంటున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలను చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యతను ఆయా ప్రాంతీయ ప్రభుత్వాలకు అప్పగించింది భారత రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ. అందులో భాగంగా రోడ్డుపై ప్రయాణించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పిస్తారు. ఈ విధమైన కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఆయా సంస్థలకు, ప్రతి రాష్ట్రానికి మంత్రిత్వ శాఖ నిధులు కేటాయిస్తుంది.

ప్రతి ఏడాది ఒక్కొక్క అంశానికి ప్రాధాన్యత కల్పిస్తూ రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తారు. 2014లో "రోడ్డుపై ఉన్నప్పుడు నీకు నీవే ముఖ్యం" అనే థీమ్‌తో వారోత్సవాలను నిర్వహించారు. వాహన చోదకులు కూడా రోడ్డుపై ఉన్న తోటి వాహన చోదకుల పట్ల, పాదచారుల పట్ల మరింత సామరస్య వైఖరితో వ్యవహరించాలన్న దానిని కూడా ఈ ఏడాది ప్రధానాంశంగా తీసుకున్నారు. 2013లో "నూరేళ్ళు జీవించి, మద్యం సేవించకు, సేవించి వాహనం నడపకు" అనే అంశం ప్రధానంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు.

రోడ్డు భద్రతా విషయంలో ప్రాంతీయ ప్రభుత్వాలనే కాకుండా పాఠశాలలు, కళాశాలలు, కమ్యూనిటి బృందాలు, అత్యవసర సేవలు, ప్రొఫెషనల్స్, వ్యాపారస్తులు తదితరులు అందరిని ఎన్ఎస్సి భాగస్వాములుగా చేస్తుంది. వీరందరూ కూడా తమ వంతు బాధ్యతగారోడ్డు భద్రతా వారోత్సవాలలో పాల్గంటారు. ఇండియన్ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ సొసైటీ, ఇంటర్నేషనల్ రోడ్డు ఫెడరేషన్ తదితర సంస్థలు కూడా గతంలో ఈ కార్యక్రమంలో పాల్గన్నాయి. గతంలో జరిగిన రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా కొన్ని ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నారు. అవి

1.వేగంగా వాహనాన్ని నడపడం, మద్యం సేవించి వాహనాలను నడపడాన్ని నివారించేందుకు ట్రాఫిక్ పోలీసులు తనిఖీలను ముమ్మరం చేయడం.

2.స్కూటర్లు, బైసికిల్స్ ప్రమాదాలకు గురికాకుండా వారికి హై విజిబిలిటీ రిఫ్లెక్టర్ టేప్‌ను పంపిణీ చేయడం

3. పాఠశాలల్లో రోడ్డు భద్రతా ఉత్సవాలను నిర్వహించడం

4. ఇందులో పాల్గొనే ప్రొఫెషనల్స్‌కు రోడ్డు భద్రతపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం. ఇందులో భాగంగానే పాఠశాలలు, కళాశాలలు, ఇతర సంస్థలు,స్వచ్ఛంద సంస్థలు, ఆసక్తి కలిగి వారందరూ 'రోడ్డు సేఫ్టీ వాక్'పేరుతో నడక కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇందులో ట్రాఫిక్ పోలీసులు కూడా పాల్గొంటారు. దీనికి సంబంధించిన పోస్టర్లు, బానర్లు, బ్యాడ్జిలు, వీడియోలు తదితర ప్రచారసామగ్రిని ఎన్ఎస్సి అందిస్తుంది.



దేశంలో నిత్యం రహదారులు రక్తమోడుతున్నాయి. ఏటా లక్షన్నర మందిని రహదారులు బలిగొంటున్నాయి. అనేక మంది క్షతగాత్రులు అవుతున్నారు. దశాబ్దకాలంలో పన్నెండు లక్షల మంది మరణానికి, అరవై లక్షల మంది అంగవైకల్యానికి రోడ్డు ప్రమాదాలు



కారణమయ్యాయి. రహదారుల మరణాలను నివారించడానికి సమూలమైన సంస్కరణలను చేపట్టాలని కేంద్రం భావించి రోడ్డు రవాణా భద్రత బిల్లును రూపొందించింది. ప్రస్తుతం అమలులో ఉన్న 1988 నాటి మోటారు వాహనాల చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం తేవాలని భావించింది. అమెరికా, బ్రిటన్ వంటి ఆరు అగ్ర దేశాలలో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి రోడ్డు రవాణా భద్రత బిల్లు 2014ను రూపొందించింది. పాత చట్టంలోని పసలేని విధానాలను సమగ్రంగా సంస్కరించి వచ్చే ఐదు సంవత్సరాలలో కనీసం రెండు లక్షల ప్రాణాలను ప్రమాదాల నుంచి కాపాడడమే ధ్యేయంగా కేంద్రం బిల్లును తయారుచేసింది. మృతుల సంఖ్యను నియంత్రించడం, రవాణా రంగం సామర్థ్యం, ప్రమాణాల పెంపుదలతో స్థూల దేశీయోత్పత్తిలో నాలుగు శాతం పెరుగుదల, పది లక్షల ఉద్యోగాలపరికల్పన అనే లక్ష్యాలుగా రవాణా భద్రతకు ప్రభుత్వం నడుం బిగించింది. రవాణా భద్రతా బిల్లు ప్రకారం కొత్తగా రెండు సంస్థలు ఏర్పాటు చేస్తారు. ఒకటి భారత మోటారు వాహనాల నియంత్రణ, రోడ్డు భద్రతా సంస్థ, రోడ్డు భద్రత, వాహన నియంత్రణ నిబంధనలు రూపొందించేందుకు పార్లమెంట్‌కు జవాబుదారీగా ఉండే స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేస్తారు. రెండోది జాతీయ రోడ్డు రవాణా బహుళ విధాన సమన్వయ సంస్థ. దీనిని వివిధ రవాణా రంగాలను సమన్వయపరిచి ఉమ్మడిగా ముందుకెళ్ళే విధంగా రూపొందిస్తారు. ఇలా కొత్త ముసాయిదా చట్టం వల్ల అధికారాలు కేంద్ర ప్రభుత్వ అధీనంలోకి వెళ్తాయి.

రోడ్డు భద్రత కోసం కట్టుదిట్టమైన నూతన చట్టం అవసరమైనప్పటికీ, జాతీయ రవాణా ప్రాధికార సంస్థ ఏర్పాటువల్ల రాష్ట్రాల అధికారాలు కేంద్రం అదీనంలోకి వెళతాయని పలు రాష్ట్రాలు విముఖత వ్యక్తం చేస్తున్నాయి. దక్షిణ భారత రవాణా మండలి 21వ సదస్సులో కేరళ, కర్ణాటక, రాష్ట్రాలు తమ అయిష్టతను వెళ్ళగక్కాయి. ముసాయిదా బిల్లులోని 336వ సెక్షన్ ప్రకారం రాష్ట్రాల పరిధిలోని రోడ్డు రవాణా కేంద్రం పరిధిలోకి వెళ్ళడం వల్ల రాష్ట్రాల ఆదాయం తగ్గుతుందని పలు రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేశాయి. శిక్షలు, జరిమానాలు భారీగా ఉండడం వల్ల నేరాలు నమోదు కాకుండా తప్పించుకునే వారు పెరగడమే కాకుండా అవినీతికి ఆస్కారం ఏర్పడుతుందని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.




రహదారుల భద్రత కోసం జరిమానాలు, శిక్షలు విధించాలి. సాంకేతి పరిజ్ఞానం సహాయంతో నూతన వ్యవస్థల ఏర్పాటుతో పాటు మౌళికమైన, సంస్థాగతమైన సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించవలసి ఉన్నది. రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనాదారుల సౌకర్యం కోసం రేడియం స్టిక్కర్లు కల్వర్టుల వద్ద, రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయాలి. రహదారుల అబివృద్ధి చర్యలతో పాటు కేంద్రం, రాష్ట్రాలు సంయుక్తంగా ముంకు వెళ్తేనే రహదారుల మృత్యుఘోషకు చరమగీతం పాడవచ్చు. లేదంటే భయానక రోడ్డు పలు జీవితాలను కకావికలం చేస్తూనే ఉంటాయి. ముసాయిదా భద్రతా బిల్లుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఉమ్మడిగా అడుగులు వేస్తేనే సంక్షేమ భావన ప్రజల సంక్షేమం రెండూ నెరవేరతాయి. ఇదంతా ఒక ఎత్తయితే మరో వైపు నుంచి రహదారులపై భద్రతగా సంచరించడం ప్రతి వ్యక్తి తన తప్పనిసరి విధిగా గుర్తించాలి. తన తోటి వారు తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలి. ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి. అందుకు గాని ట్రాఫిక్ సిగ్నల్స్‌పై పూర్తి అవగాహన ఉండాలి. ఏ సిగ్నల్ ఏ హెచ్చరికను చేస్తుందోతెలుసుకుని ఉండాలి. అప్పుడు మాత్రమే మనం రహదారిపై జాగ్రత్తగా ప్రయాణించ కలుగుతాం. వాహన ప్రమాదాలు జరగకుండా కాపాడుకోగలుగుతాం. దీని కోసం ఏ ప్రభుత్వం, ఏ అధికారి కూడా మనల్ని వెంటబడి తరమవలసిన అవసరం లేదు. జాగ్రత్తలు పాటించండి అని హెచ్చరించాల్సిన ఆవశ్యకత అంతకన్నా లేదు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏం తెలియచేస్తాయో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. మన బాధ్యతను మనం సక్రమంగా నిర్వహిద్దాం. ప్రాణాలను కాపాడుకుందాం. కాపాడుదాం.

# ఇకపై అమరావతి హెరిటేజ్ నగరం

**రావా, ప్రతినిధి, రాజధాని :** ఆంధ్రుల ధాన్యకటకం అమరావతి నగారానిన కేంద్రం హెరిటేజ్ నగరంగా కేంద్రం గుర్తించి తగిన నిధులు విడుదల చేస్తుందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఎం వెంకయ్యనాయుడు చెప్పారు. విశాఖపట్నం , తిరుపతి, కాకినాడ, నగరాలను స్మార్ట్ సిటీలుగా కేంద్రం అభివృద్ధి చేస్తుందని ఆయన అన్నారు. దీనికోసం ఒక్కోనగరానికి వంద కోట్లు కేటాయిస్తామని అన్నారు. రాష్ట్రంలో 28 పట్టణాలను అమృత్ పథకం కింద అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఏపీలో పెట్టుబడులకు అపారమైన సహజ వనరులు, సౌకర్యాలు ఉన్నాయన్నారు. వీటిని పారిశ్రామిక వేత్తలు ఉపయోగించుకోవాలని వెంకయ్యనాయుడు తెలిపారు. విశాఖ, విజయవాడలో మెట్రోరైలు నిర్మాణంతోపాటు రాష్ట్రంలో 6,500 కిమీ పొడుగునా జాతీయ రహదారులు అభివృద్ధి చేయడానికి కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పరిశ్రమల స్థాపనకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తామని చంద్రబాబు నాయుడు తెలిపారు. కాకినాడ, యానం మధ్య బకింహాం కాలువను జలమార్గంగా అభివృద్ధి చేస్తామని, 2022నాటికి దేశంలో తొలి మూడు రాష్ట్రాల్లో ఒకటిగా, 2029 నాటికి ఏపీని ప్రథమస్థానంలో నిలబెడతామన్నారు. గుజరాత్ తరువాత ఏపీకే ఎక్కు వ పెట్టుబడులు పెట్టడానికి అవకాశం ఉందన్నారు. ఆసియా అభివృద్ధి బ్యాంక్ భారతదేశ డైరెక్టర్ తెరాసాఖో మాట్లాడుతూ తాను బ్యాంక్ విశాఖపట్నం , చెన్నైల మధ్య పారిశ్రామిక రహదారి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. విశాఖపట్నం , కాకినాడ, గన్నవరంలో ఏర్పడే పారిశ్రామిక అభివృద్దిలో భాగంగా రానున్న 30 ఏళ్లలో కోటీ 10 లక్షల ఉద్యోగాలు కొత్తగా వస్తాయన్నారు. రహదారి అభివృద్ధికి అవసరమైన 652 మిలియన్ అమెరికన్ డాలర్ల రుణాన్ని తమ బ్యాంకు అందిస్తుందని తెరాసాఖో అన్నారు. జీఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ జీఎం రావు, తదితరులు ఈ సమా వేశంలో పాల్గన్నారు.



## తాత్కాలిక సచివాలయం వెలగపూడిలో

### పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ



ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక సచివాలయం నిర్మాణాన్ని రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) పరిధిలోనే వెలగపూడి గ్రామంలో చేపట్టనున్నట్లు పురపాలక శాఖ మంత్రి పినారాయణ తెలిపారు. వెలగపూడి గ్రామంలోని 205,206,207,208,214 సర్వే నెంబర్లలోని భూముల్లో ఈ నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్ లోని ఏపీ సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తక్కువ వ్యవధిలో నిర్మాణాలు చేపట్టేందుకు వెలగపూడి గ్రామం అనుకూలంగా ఉందన్నారు. టెండర్ల ప్రక్రియ గురవారం ప్రారంభం అవుతుందని మంత్రి తెలిపారు. మూడు పద్ధతుల్లో (ప్రీఫ్యాబ్రికేటెడ్, ఆర్‌సీసీ నిర్మాణం, స్టీల్ స్ట్రక్చర్) నిర్మించేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. వీటిలో ఎంపిక చేసిన పద్ధతిలో తక్కువ వ్యయంతో ఆరు నెలల్లోపు నిర్మించే వారికే ప్రాధాన్యం ఉంటుందన్నారు. టెండరు ప్రక్రియ ప్రారంభమైన 21 రోజుల తర్వాత పనులు కెటీయించి, శాఖాపరమైన అనుమతులిస్తామన్నారు. ఈ ప్రదేశానికి గుంటూరు, విజయవాడ, మంగళగిరి, నుంచి అనుసంధానం మార్గాలున్నాయి. సచివాలయంలో పనిచేసే సిబ్బందికి స్థానికంగా ఉండేందుకు తగిన వసతి వెంటనే సమకూరే అవకాశం లేనందున విజయవాడ, గుంటూరు, మంగళగిరిల నుంచి వెళ్లాల్సి వస్తుంది. తుళ్లూరు, రాయపూడి, మందడం,వంటి గ్రామాల్లో కొన్ని ఇళ్లు అద్దెకు దొరికే అవకాశం ఉంది. పట్టణ ప్రాంతాల్లోనే ఉండాలనుకుంటే తాత్కాలిక సచివాలయం ప్రాంతానికి గుంటూరుకంటే మంగళగిరి, విజయవాడ సమీపంలో ఉంటాయి. గుంటూరునుంచి వెలగపూడి,39కిమీ ఉండగా, విజయవాడనుంచి 23 కిమీ దూరం ఉంది. ప్రకాశంబ్యారేజీ నుంచి కరకట్ట మీదుగా అయితే 10 కిమీ మంగళగిరి నుంచి 12 కిమీ దూరంలో ఈ ప్రాంతం ఉంది. రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రదేశానికి సుమారు 3 కిమీ దూరంలో ఉంటుంది. ముఖ్యమంత్రి నివాసానికి సుమారు 8 కిమీ దూరంలో ఉంది. గుంటూరు నుంచే వెళ్లే వారు తాడికొండ, పెదపరిమి, తుళ్లూరు, రాయపూడి, మోదుగలంక పాలెం, వెలగపూడి, మల్కాపురం మీదుగా వెళ్లాలి. మల్కాపురం దాటాక కుడివైపు ఐనవోలు మార్గంలో ఒక కిమీ లోపే తాత్కాలిక సచివాలయ ప్రదేశం ఉంటుంది.విజయవాడ అమరావతి మార్గంలో వచ్చేవారు ఉండవల్లి, పెనుమాక, కృష్ణాయపాలెం,మందడం మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. మంగళగిరి నుంచి సచివాలయం ప్రాంతానికి రెండు మార్గాలున్నాయి. మంగళగిరి,నిడమర్రు, రురగల్లు, ఐనవోలు మీదుగా అక్కడికి చేరుకోవచ్చు. కృష్ణాయపాలెం, మందడం మీదుగానైనా చేరుకోవచ్చు.

## రాజధాని ప్రాంత రైతులకు అవగాహన సదస్సులు

సీఆర్‌డీఏ చట్టం ప్రకారం రాజధాని ముసాయిదా ప్రణాళికపై సూచనలు, సలహాలు తీసుకునే గడువు ఈ నెల 25తో ముగుస్తున్నందున ఆ ప్రాంత రైతులకు అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు పురపాలక మంత్రి నారాయణ పేర్కొన్నారు. భూ సమీకరణతోపాటు రాజధాని బృహత్ ప్రణాళికను ఫిబ్రవరి 1 నుంచి నోటిఫై చేస్తామన్నారు. నెల తర్వాత రాజధాని రైతులకు లాటరీ పద్ధతిలో ప్లాట్లు కెటాయిస్తామని తెలిపారు. ఈ ప్రక్రియ మార్చి 1 నుంచి నెలాఖరు వరకు ఉంటుందన్నారు. అనంతరం సచివాలయం, రోడ్లు, భవనాల నిర్మాణం చేపడతామన్నారు. రాజధాన ప్రాంతంలోని కోర్‌కేపిటల్ పరిధిలో ఉన్న తాళ్లాయపాలెం, ఉద్దండరాయుని పాలెం, లింగాయపాలెం, గ్రామాల రైతులు అభివృద్ధి చేసిన ప్రాంతంలోనిజరీబు భూమిఉన్నవారికే ఈభూములు కెటాయిస్తామని మంత్రి ప్రకటించారు. ఈ మూడు గ్రామాలవారికి తప్ప సీఆర్‌డీఏ పరిధిలోని రైతులందరికీ వారి గ్రామాల్లోనే భూములు కేటాయిస్తామని ముందే ప్రకటించినట్లు తెలిపారు.

## ఆరోగ్యం

డాక్టర్ దీపక్ వర్మ
బి.హెచ్.ఎమ్.ఎస్.



## అపెండిసైటిస్

**అపెండిసైటిస్ అనే వ్యాధి పేగుకు సంబంధించిన సమస్య. ఇది ఆడ, మగ ఇద్దరిలో కనిపించే సమస్య. ఈ వ్యాధి ముఖ్యంగా యుక్త వయస్సులో ఉండే వారిలో మరియు చిన్న పిల్లలలో ఎక్కువగా కనిపించును. ఈ వ్యాధి ముఖ్యంగా రెండు రకాలు**

**1. ఎక్యుట్ అపెండిసైటిస్, 2. క్రానిక్ అపెండిసైటిస్**

అపెండిసైటిస్ అనే ఈ సమస్య అపెండిక్స్ అనే పేగు అంతర్భాగం మూసుకు పోవడం వలన సంభవిస్తుంది.

**లక్షణాలు**

- కడుపులో ఇబ్బందికరమైన లక్షణాలు కనిపించడం
- ఆకలి మందగించడం
- కడుపు కుడి భాగం బద్దు నుండి కుడి వైపునకు నొప్పి తీవ్రంగా ఉండటం
- వాంతులు విపరీతంగా ఉండటం, వాంతి తరువాత కూడా ఇంక వాంతి వస్తున్నట్లు ఉండటం
- విరోచనాలు అతిగా అవ్వడం
- అపెండిక్స్ వాపు తీవ్రతను బట్టి, మూత్ర నాలము కూడా ఇబ్బందులకు గురి అవ్వడం. మూత్రం కూడా మంటగ నొప్పిగా రావడం
- తరుచు జ్వరం రావడం. శరీర తాపం 100 డిగ్రీల నుంచి 101 డిగ్రీల ఫారిన్‌హీట్ వరకు పెరగడం
- గుండె దడ, గుండె వేగంగా కొట్టుకోవడం
- నాభి కుడి వైపు భాగం చాలా సున్నితంగా ఉండటం. చిన్న తాకిడికి కూడా విపరీతమైన నొప్పిరావడం

**కారణాలు :**

- అపెండిక్స్ మల పదార్థాలతో మూసుకు పోవడం వలన
- వైరల్ ఇన్‌ఫెక్షన్ వలన
- బాక్టిరియల్ ఇన్‌ఫెక్షన్‌లు
- పేగులలో నలు పురుగులు లేదా నట్టల వలన
- ప్రొటోజోవల్ ఇన్‌ఫెక్షన్‌లు
- కడుపు భాగానికి హానికరమైన దెబ్బలు తగలడం. ప్రమాదాల వలన కడుపులోకి ఏవైనా వస్తువులు గుచ్చుకుని ఇన్ఫెక్షన్ అవ్వడం

**పరీక్షలు :** సీబీసీ, ఈఎస్సాఆర్, యూసీజి అబ్డామెన్, ఎంఆర్ఐ, సిటి, యురిన్ ఎనాలిసిస్

**జాగ్రత్తలు**

- పచ్చని ఆకు కూరలు, కూరగాయలు తినడం
- పీచు పదార్థాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం
- ప్రాసెస్‌డు ఫుడ్ నియంత్రించడం
- ఎక్కువగా ఉన్న తీపి పదార్థాలు, మైదా, బేక్ చేసిన పదార్థాలు నియంత్రించడం
- పేగులను ఇరిటేట్ చేసే ఆహార పదార్థాలు, నియంత్రించడం ఉదా : మసాలా, పచ్చడులు, మద్యపానం
- మానసిక ప్రశాంతత
- శారీరక వ్యాయామం
- ఒంటికి సరైన సూర్య రశ్మి తగిలేలా చూసుకోవడం. ఇలాంటి జీవన శైలిలో మార్పులు చేసుకోవడం వల్ల వచ్చే రోగాలు ఆరోగ్యమైన జీవన శైలిని అలవాటు చేసుకోవడం ఎంతో అవసరం

**హోమియో వైద్యం**

రోగానికి, రోగ లక్షణాలకు మాత్రమే ఈ వైద్యం పరిమితి కాకుండ, రోగిని, రోగి మానసిక, శారీరక తత్వాలను దృఢ పరుచుకుంటూ, సహజ సిద్ధంగా, ఎటువంటి శారీరక అలజడులు, రోగాన్ని అణగ తొక్కకుండా జరిగే వైద్యం ఈ హోమియోపతి.

# పిన్‌కోడ్.... పిన్‌కోడ్... పిన్‌కోడ్




**రావా ప్రతినిధి :** మీరు మీ బంధువులకు గాని, మిత్రులకు గాని ఏదైనా ఉత్తరం రాశారా? మీరు ఏదైనా ఉద్యోగానికి దరఖాస్తు పంపరా? లేదా మీరు మీకు సంబంధించిన పై అధికారులకు ఒక ఫిర్యాదు పంపారా? ఏదైనా విజ్ఞాపన పంపారా? లేదా దూర ప్రాంతంలో ఉన్న మీ సన్నిహితులకు, ఆత్మీయులకు ఏదైనా బహుమతిని పార్శిల్ ద్వారా పంపారా? ఇవన్నీ సకాలంలో వారికి అందాయా? గడువు దాటినాక అందాయా? ఒక వేళ మీరు నిరుద్యోగులైతే మీరు ఏదైనా ఉద్యోగం కోసం ఒక సంస్థకు దరఖాస్తు చేసుకున్నట్లయితే ఆ సంస్థ మీకు పంపిన ఇంటర్వ్యూ కార్డు లేదా మీరు సెలక్టయితే అపాయింట్‌మెంట్ ఆర్డర్ సకాలంలో మీకు అందలేదా? కారణం ఏమిటో తెలుసుకున్నారా? ... మీరు మీ ఊరుకి సంబంధించిన పిన్‌కోడ్‌ను ఉపయోగించక పోవడమే ప్రధానమైన కారణమై ఉంటుందని మీరు ఊహించారా? ఆ....ఇప్పుడిదంతా ఎందుకండి...ఇంకా ఈ కాలంలోనూ తపాలశాఖ ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు ఎవరు జరుపుతున్నారు? టెక్నాలజీ పెరిగిపోయి ఎస్ఎమ్ఎస్‌లు, ఈ మెయిళ్ళ ద్వారా మరీ తప్పితే కొరియర్ల ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతుంటే పాతకాలపు చింతకాయ పచ్చడిలా తపాలశాఖను పట్టుకు వేలాడుతున్నారేంటండి బాబు! అంటున్నారా! అయితే మీరు తప్పులో కాలేసినట్లే... ఆధునిక కాలంలో మీరు ఉపయోగించే కొరియర్ సర్వీస్ అయినా పిన్‌కోడ్ ఉపయోగించాల్సిందే. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన తపాల శాఖ ఈ పిన్ కోడ్ ఆధారంగానే సకాలంలో ఉత్తరాలను చేరవేయకలుగుతుంది. ఇది లేకపోతే మీకు అందాల్సిన సమాచారం ఆలస్యంగా అందినట్లే.... మీకు అతి ముఖ్యమైన అవకాశాలు దూరమైపోయినట్లే... జాగ్రత్త సుమా! ఏంటండి బాబు! అంతలా హెచ్చరిస్తున్నారు. ఇంతకీ పిన్‌కోడ్ ఏమిటి....దాని గొడవేమిటి.... తెలుసుకోవాలని ఉందా! అయితే ఇది చదువుతూ పదండి ముందుకు.....

ప్రతి ఏడాది జనవరి 15 నుంచి 21 వరకు పిన్‌కోడ్ వారోత్సవాన్ని జరుపుకొంటాము. పిన్‌కోడ్ ప్రాధాన్యతను అందరికి తెలియచేసి దానిపై అవగాహన కలిగించేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటాము. మీరు ఉపయోగించే పోస్ట్‌కార్డ్, ఇన్‌లాండ్‌లెటర్, కవర్, పార్శిల్ కవర్, ఉద్యోగ దరఖాస్తులో మీ చిరునామా రాసినప్పుడు, లేదా ఇతరుల నుంచి ఏదైనా సమాచారాన్ని లిఖిత పూర్వకంగా మీరు అందుకోవాలనుకున్నప్పుడు ఈ పిన్‌కోడ్‌ను తప్పనిసరిగా ఉపయోగిస్తాం. ఇది మన సందేశం గమ్యస్థానానికి సక్రమంగా చేరేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. దీని కోసం నలుచదరపు ఆకారంలో ఒక బాక్స్ ఉంటుంది. ఇది ఆరు చిన్న చిన్న గదులుగా విభజించబడి ఉంటుంది. మనం సమాచారం ఇచ్చే ప్రతిసారి దీనిని పట్టించుకోము. పిన్‌కోడ్‌ను వేయము. నిర్లక్ష్యం చేస్తుంటాము. కాని ఆ మొత్తానికి కీలకము, అత్యవసరము ఇదే. ఇది లేకుండా మీరు ఎంత ముఖ్యమైన విషయం రాసిన, సమాచారం తెలిపినా అది గమ్యస్థానానికి సక్రమంగా చేరదు. మీ సమాచారాన్ని గమ్య స్థానానికి చేర్చేందుకు తపాల శాఖకు పిన్‌కోడ్ ఒక స్టీరింగ్ లాంటిది. స్టీరింగ్ సరిగా లేనిదే వాహనం ఎటూ కదలదు. బండి నత్తనడకన నడుస్తుంది. అలానే పిన్‌కోడ్ లేనిదే మీ సమాచారం గమ్య స్థానాన్ని చేరడంలోనూ తీవ్ర జాప్యం జరుగుతుంది.

ఇంతకీ పిన్‌కోడ్ పూర్తి రూపం పోస్టల్ ఇండెక్స్ నంబర్(పిఐఎన్). ఇది ఆరు అంకెలు గల ఒక సంఖ్య. దేశ వ్యాపితంగా ఉన్న ప్రతి పోస్టాఫీసుకు ఒక పిన్‌కోడ్ ఉంటుంది. ఈ పిన్ నెంబర్ ఆ పోస్టాఫీసుకు మాత్రమే పరిమితమై ఉంటుంది. అదే నంబరు మరో పోస్టాఫీసుకు ఉండదు. దేశ వ్యాపితంగా ఉన్న ఏ మారు మూల ప్రాంతానికైనా సరే సమాచారాన్ని చేర వేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. పిన్‌కోడ్ ఖచ్చితమైన చిరునామాకు సమాచారాన్ని చేరవేస్తుంది.



దేశ వ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలన్నిటిని ఎనిమిది పిన్ జోన్‌లుగా విభజించబడి ఉన్నాయి. అవి

నెంబర్ 1 : హర్యానా, డిల్లీ, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, జమ్మూ కాశ్మీర్
నెంబర్ 2 : ఉత్తర ప్రదేశ్, ఉత్తరాంచల్
నెంబర్ 3 : రాజస్థాన్, గుజరాత్
నెంబర్ 4 : మహారాష్ట్ర, చత్తీస్‌ఘర్, మధ్య ప్రదేశ్
నెంబర్ 5 : ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
నెంబర్ 6 : కేరళ, తమిళనాడు
నెంబర్ 7 : ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, ఈశాన్య ప్రాంతం
నెంబర్ 8 : బీహార్, జార్ఖండ్

ఈ పిన్ కోడ్ ఆరు అంకెలను కలిగి ఉంటుంది. అందులో చివరి మూడు అంకెలు జిల్లాలో మన సమాచారం చేరవలసిన ఖచ్చితమై పోస్టాఫీసు ఏ పట్టణంలో, ఏ ప్రాంతంలో ఉందో తెలియచేస్తుంది.

**పిన్‌కోడ్ వ్యవస్థను మొదటిసారిగా 1774వ సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీన ప్రారంభించారు. అప్పుడు కేవలం మూడు పిన్‌జోన్‌లు మాత్రమే ఉన్నాయి. బెంగాల్, మద్రాస్, బోంబే. మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత భారత పిన్‌కోడ్ వ్యవస్థను 8 పిన్ జోన్‌లుగా విభజించారు.**

# ఆత్మయోగిని, కవయిత్రి లాదేడ్

ఆమె



కాశ్మీర్ లోయలో లాదేడ్ అనే ఒక చందమామ... ఆమె ఒక కవయిత్రి, శుష్క మత సంప్రదాయాల్లో డొల్ల తనాన్ని , పలాయనా వాదాన్ని, భయాన్ని ఎండగట్టిన ఆత్మ యోగిని. కాశ్మీర్ అంటే మనకి మక్కువ ఎక్కువ కానీ తెలిసింది తక్కువ. బిల్హన , కల్హణ వంటి కవులు , ఆనందవర్ధన, అభినవ గుప్త వంటి సంస్కృత వేదాంత వేత్తలు కవులే కాక , కవయిత్రులు అనేక పండితులు , సన్యాసినులు కు పుట్టినిల్లు కాశ్మీరు. సంస్కృతం, శైవం వర్ధిల్లిన భూమి భూతల స్వర్గం కశ్మీరు. బిల్హన రాసిన 50 ప్రేమ పద్యాలు స్పేనిష్‌లో, "సిన్క్వెంత పోయమాస్ దెల్ అమోర్ ఫర్తివో" గా అనువదించ బడ్డాయి. ఈ ప్రేమ పద్యాలు మన భాషల్లో దొరకకపోయినా విదేశా భాషలలో దొరకడం కొంత విడ్డూరంగా ఉంటుంది. కల్హణుడు రాసిన ఆత్మ కవిత్వం (సోల్ పోయెట్రీ ) మీద భరతముని రాసిని నాట్యశాస్త్రం మీద వ్యాఖ్యానం రాశాడు అభినవగుప్తుడు . ఇది కూడా ఇంగ్లిష్ లో దొరుకుతుంది. కాశ్మీర్‌లో లాల్ దేడ్ అనే గవర్నమెంట్ ఆసుపత్రి తో మెడికల్ కాలేజీ ఉంది. ఆపేరు విచిత్రంగా అనిపించినా, శివ యోగిని పేరుపెట్టడం వెనుక ఆసక్తికరమైన కథ ఉంది. కాశ్మీరులోని పామ్పొరలో లాల్ దేడ్ పేరున ఒక సరస్సు కూడా ఉంది. ఐకమత్యం , సహనం, సౌభ్రాతృత్వం గురించి చెపుతూ కాశ్మీరు లోయలో వెన్నెల కురిపించిన చందమామ ఈమె. కొందరామెను హిందువని, ముస్లిం అని రెండు మతాల వారు వాదించుకున్నా, ఇరుమతాలు ఆమెను గౌరవించాయి. ఇప్పటికీ కాశ్మీర్‌లో ఆమె అంటే చాలా గౌరవం చూపుతారు. ఆమె పెళ్లి ఒక వ్యధ , భర్త అత్తగారు పెట్టిన బాధలకు గొప్ప సహనాన్ని చూపిన ఆవిడ మాట్లాడే ప్రతి మాట పద్యరూపంలో ఉండేదని చెపుతారు. ఆమె ఆశువుగా పద్యాలు చెప్పిన కవయిత్రి. అత్తగారు ఆమెను ఎన్ని బాధలు పెట్టినా కిమ్మనక సహించటమేకాక ఎంతో గౌరవం చూపించేది. ఆమె అన్నం ప్లేట్లో అత్తగారు ఒక రాయి పెట్టి ఆ రాయి పై అన్నం వడ్డిన్చేవారట. చూసే వారికి ఎక్కువ అన్నం పెట్టినట్టు కనిపించేది కాని ఆమెకు మాత్రం భోజనం సరిపోయేది కాదు. అయినా అత్తా గారి పట్ల ప్రేమతో , సహనంతో ఉన్న ఈ వనిత భోజనానంతరం, ఆ రాయిని శుభ్రం చేసి ఒక మూల తన అత్తగారు మళ్ళీ వాడడానికి సిద్ధం చేసేది. ఈమెకు మరొక పేరు లల్లేస్వరి. కాశ్మీర్‌లో శైవానికి ప్రతీక లల్లాదేవి ఆద్యాత్మికతను తన పద్యాలలో నింపి శుష్క మత సంప్రదాయాల్లో డొల్లతనాన్ని , పలాయనా వాదాన్ని, భయాన్ని ఎండగట్టిన ఆత్మ యోగిని. లల్లాదేవి పద్యాలు ఆద్యాత్మిక దివ్యకాన్తులీనుతూ జ్ఞాన మార్గాన్ని చూపుతాయి. మనసు గుర్రాన్ని జ్ఞానమనే కళ్ళెంతో అదుపు చేయమనే ఆమె తాత్వికత, ఎముకలు, రక్తమాంసాలలోను నిండి ఉన్న భగవంతుడ్నిశరీరంలో కనుగోవాలని, లేకుంటే మరణానంతరం కనుగోలేమనే ఈ యోగిని ఆలోచనలు పద్యరూపంలో నిలిచి ఉన్నాయి. తన పద్యాలతో మత్యుంజయురాలిగా మిగిలిన యోగిని లల్లాదేవి.

–పూలబాల

# నిఘా నీడలో కరకట్ట మార్గం



**రావా, ప్రతినిధి రాజధాని :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసం ఉండే అమరావతి కరకట్ట మార్గంలో నిఘా కట్టుదిట్టం చేశారు. కరకట్ట మార్గాన్ని నిఘానేత్రాలు అనుక్షణం కనిపెట్టుకునేలా కెమెరాలను అమర్చారు. సీతానగరం వద్దనుంచి ముఖ్యమంత్రి నివాసం వరకు కరకట్ట మార్గంలో రెండు కిలోమీటర్ల వరకు 20 నిఘానేత్రాలు ఏర్పాటు చశారు. కరకట్టపై రాకపోకలు సాగించే ప్రతివాహనం ఇందులో రికార్డవుతుంది. కరకట్ట మార్గంలోకి ప్రవేశించే సీతానగరం వద్ద కృష్ణాపశ్చిమ కాల్వ పడవల రేవు, కొండవీటి వాగు రెగ్యులర్ వద్ద , ఇలా ఒక్కో ప్రదేశంలో రెండు కెమేరాల చొప్పున అమర్చారు. దీంతో కరకట్టపై 24 గంటల పాటు నిఘా నేత్రాలు పరిశీలిస్తుంటాయి. సీతానగరం వద్ద నిరంతర పోలీసు చెక్‌పోస్టు, సీఎం నివాసం దాటిన తర్వాత మరో పోలీసు చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. సీఎం నివాసానికి వెళ్లే ఉండవల్లి ర్యాంపువద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. సీఎం నివాసానికి వెళ్లే ఉండవల్లి ర్యాంపు వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఉండవల్లి గృహాల వద్ద కొండవీటి వాగు వంతెన వద్ద పోలీసు చెక్‌పోస్టుకు నెలకొల్పారు.

# దంతాలు.. సంరక్షణ.. జాగ్రత్తలు



**మానవ శరీరంలో ప్రతి అవయవానికి దానికి ఉండే ప్రాధాన్యత దానికి ఉంది. వాటిలో దేనికి ఏ మాత్రం అనారోగ్యం వచ్చినా అంతిమంగా వ్యక్తిపై ఆ ప్రభావం ఉంటుంది. శరీరంలో దంతాలు ఆహారాన్ని నమలడానికి ఎంత అవసరమో వేరే చెప్పనవసరం లేదు. చక్కని దంతాలు అందం కూడా. ఇటీవల కాలంలో ఆధునిక అలవాట్ల కారణంగా దంత క్షయం చిన్న వయస్సు నుంచే ప్రారంభమవుతోంది. దంత పరిశుభ్రతకు ప్రాచీన ప్రజలు వాడిన పదార్థాల్లో దంత పటిష్టతకు తోడ్పడేవి. పేస్టులు, బ్రష్‌లు వాడడం ప్రారంభించిన తర్వాత దంత వ్యాధులు సర్వ సాధారణం అయిపోయాయి. పదార్థాల రుచిని ఆస్వాదించాలంటే వాటి మింగకుండా నమలడం అవసరం. అందుకు చక్కని దంతాలు కావాలి. శీతాకాలంలో దంత సమస్యలు ఎక్కువగా ఉత్పన్నమవుతాయి. ప్రధానంగా పిప్పి పళ్లు ఉన్నవారికి శీతాకాలంలో పోటు వస్తుంది.**

## పిప్పి పన్ను..

పిప్పిపన్ను మనిషిని చెప్పలేనంత బాధకు గురిచేస్తుంది. పంటిపోటుకు, చిగురు దాని పరిసరాలు బాగా వాచి సలపరింతకు గురిచేస్తుంది. తద్వారా జ్వరం రావడమే కాకుండా, నోటి ద్వారా ఏదీ తినలేరు. ఆహారం లోనికిపోవడం చాలా దుర్లభం. ముఖ్యంగా ఈ వ్యాధి రావడానికి కారణం అపరిశుభ్రత, దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, కడిగినా ఏ పుల్లతోనో, ఏ పళ్లపొడి దొరికితే దానితో శుభ్రం చేయడం, మాటిమాటికీ పుల్లలు పళ్ల సందుల్లో చేరి గుచ్చడం వంటివి ప్రధాన కారణాలు.

నోరు పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం వల్ల, ఆహార పదార్థాలు పళ్ల సందుల్లో ఇరుక్కుపోయి నిలవ ఉండి కుళ్లడం జరుగుతుంది. లాక్టిక్ ఆసిడ్ లాంటి ఆమ్లాలు బ్యాక్టీరియా సహాయంతో మొదలై పండ్ల సందున చిన్న చిన్న రంధ్రాలు కావడం, మరలా అవి పెద్దమై పిప్పి పన్ను తయారు కావడం జరుగుతుంది.



## గర్భిణిల్లో అధిక దంత సమ్యలు

గర్భిణిల్లో దంత సమస్యలు ఎక్కువగా కనిపిస్తుం టాయి. దీనికి కారణాలు చాలా ఉన్నాయి. 1.నోటి పరిశుభ్రత లేకపోవడం, ఎగుడు దిగుడు పళ్లు ఉండడం, నోటితో గాలి తీసుకోవడం, గర్భధారణ, ముఖ్యంగా విటమిన్లు లోపించిన ఆహారం తీసుకోవడం వల్ల దంత వ్యాధులు వారిలో వస్తాయి.

చిగుళ్లు వాయడం, చీము, రక్తం వంటి సమస్యలు ఎదురైనప్పుడు మంచి పేస్టు వాడడం, వెంటనే దంత వైద్యునికి చూపించి సలహాలు పాటించడం అవసరం.

చిగుళ్లు నొప్పిగా ఉండటం, పండ్లు తోముకునేటప్పుడు చాలా బాధగా ఉండడం, నోటి నుంచి దుర్వాసన రావడం, ముట్టుకుంటే చిగుళ్ల నుంచి రక్తం కారడం మొదలైన లక్షణాలు కలిగినప్పుడు సత్వరమే జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ముఖ్యంగా దంతములు పుష్టికరంగా ఉండాలంటే విటమినులు సంపూర్ణంగా లభించే ఆహారం తీసుకోవడం ముఖ్యం. శరీరానికి తగినంత కాల్షియం అవసరం. ఈ వ్యాధిని గుర్తించిన వెంటనే గమ& పెయింట్‌గాని, బొరాక్స్ గ్లిజరిన్‌నుగాని చిగుళ్లకు పట్టించాలి. ఏం చేసిన దంత వైద్యున్ని సంప్రదించడం ముఖ్యం. చిగుళ్లు గాయపడకుండా మెత్తటి బ్రష్‌తో పండ్లు తోముకోవాలి. ప్రతిరోజూ ఉప్పునీటితో పుక్కిలి పట్టడం వల్ల కూడా చక్కని పలితం ఉంటుంది.



## జాగ్రత్తలు ..

1. పగుళ్లనూ, మచ్చలనూ అశ్రద్ధ చేయకూడదు
2. పిప్పి పన్ను అని నిర్ధారణ జరిగితే ఆ పనున నందలి ఖాళీని సిమెంటుతో నింపించాలి. దీనివల్ల పిప్పి అభివృద్ధి నిలిచిపోతుంది.
3. పిప్పి పన్నుతో అధికంగా బాధకలిగినప్పుడు లవంగనూనెలో ముంచిన దూది పంటిలో ఉంచి వెంటనే వైద్యుని సంప్రదించాలి. పిప్పి ద్వారా శిథిలమైన పన్నును వెంటనే పీకించడం మంచిది.

లేకపోతే పన్ను వ్యాధి చిగురుకు వ్యాప్తించి, చిగురు వాపుతో దవడ వాపు ఆరంభమై చలి, జ్వరం అలన్న హితవు లేకపోవడం, ఆకలి ఉన్నా, ఆహారం తీసుకోకపోవడం వంటి బాధలు అనుభవించాల్సి వస్తుంది. వ్యాధి చిన్నదిగా అనిపించినా బాధమాత్రం వర్ణనాతీతం. అందుకే పిప్పి పన్నువిషయంలో అశ్రద్ధ చేయకూడదు. దంతాలు వచ్చేటప్పుడు పసిపిల్లలు ఒకటే ఏడుస్తుం టారు. బిడ్డ ఆరునెలల వయసు వచ్చేసరికి దంతాలు రావడం ప్రారంభమవుతుంది.

ఆ సమయంలో పిల్లలకు విరేచనాలు, జ్వరం రావడం సంభవిస్తూంటుంది. దవడ నుంచి చిగురును చీల్చుకుని గాని పన్ను రాదు. చిగురు ఎర్రగా వాచి బాధపెట్టడం మూలంగా లేత వయసు గల పిల్లలు తట్టుకోలేఉక, ఏడుస్తుంటారు. చిగురుకు గంపెయింట్ పూయడం మంచిది. పిల్లలు మట్టి కెలుకుతా నోటిలో పోసుకుంటూ ఉంటారు. అటువంటివి జరగకుండా పిల్లలను జాగ్రత్తగా చూడాలి. పాలపీకలు, పాల సీసాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పళ్ల సమ్యలు ఉంటే దంత వైద్యునికి చూపించి, సలహాలను పాటించడం చాలా మంచిది. ఆ సమయంలో పిల్లలకు ద్రవ పదార్థం ఇవ్వడం మంచిది. కొందరి పిల్లల్లో పుట్టుకతోనే దంతాలు వచ్చే అవకాశం ఉంది. దవడలో దంతాలు పుట్టి ముందుగా అభివృద్ధి కావడం వల్ల పై విధంగా జరుగుతుంటుంది.

ఇది తల్లులు గర్భిణులుగా ఉన్నప్పుడు తీసుకునే బలవర్ధక ఆహారం పై ఉంటుంది. ఒక్కొక్కసారి తల్లిదండ్రుల్లో సిఫిలిస్ వంటి వ్యాధులు జీర్ణించి ఉండడం వల్ల పిల్లలు అసలు దంతాలు లేకుండా జన్మించడమే? గొగ్గి పళ్ళతో పుట్టడమో? అంగవిహీనులు కావడమో జరుగుతుంది.

దంతాలు పరిశుభ్రం చేసుకునే సమయంలో తప్పనిసరిగా కొన్ని నియమాలు పాటించాల్సిఉంది. ఫ్లోరైడ్ టూత్ పేస్టును ఉపయోగించడం చాలా మంచిది. పళ్లు బ్రష్‌తో కడిగేటప్పుడు చిగుళ్ల సందుల్లో కూడా పోనిచ్చి, లోపలా, వెలుపలా పరిశుభ్రంగా కడగాలి. పళ్ల సందుల్లోకి నీరు పొయ్యే విధంగా రెండుమూడు సార్లు పుక్కిలించడం అవసరం.

చుట్ట, బీడీ, సిగరెట్, టీ తదితర అలవాట్లు విరివిగా ఉన్నవారు కూడా నోటి విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ఇవేవీ లేని స్త్రీలలో కూడా నోటి దుర్వాసన ఉంటుంది. శ్వాస కోశ వ్యాధులు కూడా దీనికి కారణం కావచ్చు. ఏమైనా, దంతవైద్యుడిని సంద్రించడం మాత్రం శ్రేయస్కరం.

మాట్లాడేటప్పుడు దుర్వాసన వస్తుంటే వారు ఎంత అందంగా ఉన్నా వారి సమీపంలోకి వచ్చేందుకు ఎవరూ సాహసించరు. వారు కూడా తమ దుర్వాసన గురించి మానసికంగా బాధపడి నలుగురిలోకి వచ్చేందుకు భయపడుతూ ఉంటారు. అటువంటి వ్యక్తుల్లో ఎన్ని ప్రత్యేకతలు ఉన్నా రాణించడం కష్టం. వ్యాధి ఎటువంటిదైనా సిగ్గుపడకుండా వైద్యుని సంప్రదించడం మేలు. అటువంటివారు నోటిని ఎక్కువగా కడుగుతూ ఉండాలి. కదులుతున్న దంతాలు పీకించడం కూడా మంచిది.

చిగుళ్ళు వాపు ఉండి చీము కారుతున్నప్పుడు పెన్సిలిన్ ఇంజక్షన్ బాగా పనిచేస్తుంది. దంత వ్యాధుల వల్ల పయోరియా, క్యాన్సర్ వంటి భయంకర రోగాలు కూడా వచ్చే అవకాశం ఉంది. లైకన్‌ప్లానస్, సబ్ మ్యూకస్, ఫైబ్రోసిస్, ల్యుకోప్లేకియా అనే వాటి మూలంగా క్యాన్సర్ సంభవించవచ్చు. దంత వ్యాధులు ఉంటే సుగంధద్రవ్యాలు, కారపు వస్తువులు తగ్గించాలి. పొగ తాగడం తగ్గించడం, లేదా మానడం ఉత్తమం.

# మౌలానా మసూద్ అజర్ అరెస్టు

ఇస్లామాబాద్ : పఠాన్‌కోట్ ఘటన తర్వాత భారత్ తీసుకువచ్చిన ఒత్తిడికి పాకిస్థాన్ తలగ్గింది. ఈ దాడికి బాధ్యులుగా భావిస్తున్న మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు, జైషే మహమ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజర్, అతని సోదరుడు రెహ్మాన్, రవూఫ్‌లను అరెస్టు చేసింది. వీరితోపాటు పలువురు జైషే ఉగ్రవాదులను అరెస్టు చేసింది. వీరితో పాటు పలువురు జైషే ఉగ్రవాదులను అరెస్టు చేసినట్లు పాక్ ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. దీంతోపాటు జైషే సంస్థకు చెందిన కార్యాలయాలను సీల్ చేసినట్లు వెల్లడించింది. షరీఫ్ నేతృత్వంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశం (ఆర్మీ చీఫ్ జనరల్ రషీల్ షరీఫ్, ఐఎస్ఐ చీఫ్, హోం, ఆర్థిక మంత్రులతో పాటు విదేశాంగ శాఖ సలహాదారు సర్తాజ్ అజీజ్‌తో పాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారు.) పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదాన్ని ఏరివేసేందుకు పకడ్బందీగా పనిచేయాలని.. ఆ ప్రయత్నంలో భారత్‌తో కలసి పనిచేయాలని నిర్ణయించింది. ఉగ్రవాదులు ఏరివేతకు తీసుకుంటున్న చర్యలపై సమావేశం సంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో పాటు పఠాన్‌కోట్ ఘటనలో లోతైన విచారణ కోసం ఐఎస్ఐ, ఎంఐ, ఐబీలతో పాక్ ప్రధాని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం జనవరి 15న (శుక్రవారం) ఇస్లామాబాద్‌లో ఇరుదేశాల విదేశాంగ కార్యదర్శుల సమావేశం జరగాల్సి ఉండగా, పఠాన్‌కోట్ ఉగ్రదాడుల నేపథ్యంలో ఈ భేటిపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ దాడికి వ్యూహ రచన పాకిస్థాన్‌లో జరిగినట్లు, జైషే ఉగ్రవాదులే దాడికి పాల్పడినట్లు ఆధారాలు అందజేసిన భారత్.. బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందేనని పట్టుపట్టింది. ఈ నేపథ్యంలో గతవారంలో పాకిస్థాన్ ప్రధాని షరీఫ్ వరుసగా రెండురోజులు ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. మోడీ ప్రభుత్వం ఇచ్చిన ఆధారాలతో దర్యాప్తు ప్రారంభించాలని ఆదేశించారు. దీంతోపాటు మరిన్ని వివరాలు పంపించాలని భారత్‌ను కోరారు. జనవరి 2న జైషే ఉగ్రవాదులే పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడికి పాల్పడ్డారని భారత భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆధారాలు అందించారు. ఈ నేపథ్యంలో అజార్ అరెస్టు జరిగింది.



**1994లో అల్లర్లకు ప్రయత్నం..** 1994లోనే శ్రీనగర్‌లో హర్కతుల& జిహాదీ సాయంతో అల్లర్లు సృష్టించేందుకు జైషే చీఫ్ మసూద్ అజర్ ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పక్కా సమాచారంతో భారత బలగాలు అజర్‌ను అరెస్టు చేశాయి. దీంతో మజూద్‌ను విడిపించేందుకు 1995లో కొందరు ఉగ్రవాదులు కాశ్మీర్‌కు వచ్చిన విదేశీ పార్యటకులను కిడ్నాప్ చేశారు. ఇందులో నుంచి ఒక టూరిస్టు తప్పించుకోగా, మిగిలిన వారిని ఉగ్రవాదులు చంపేశారు. ఈ ప్రయత్నం బెడిసికొట్టడంతో 1999 డిసెంబరులో 155 మంది ప్రయాణికులతో వెళుతున్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం (ఐసీ 184)ను ఉగ్రవాదులు హైజాక్ చేశారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని కాందహార్‌లో విమానాన్ని ల్యాండ్ చేసి ..మసూద్‌తో పాటు మరో ఇద్దరు కరడుగట్టిన నేరస్తులను విడిపించుకున్నారు. 2001లో భారత పార్లమెంటుపై దాడికి కూడా మజూద్ వ్యూహరచన చేశారు. అప్పుడు భారత& ఒత్తిడితో జైషే చీఫ్‌ను అరెస్టు చేఉసినా... 2002లో విడుదల చేశారు. అప్పటి నుంచి అజర్‌పై భారత్ దృష్టిపెట్టింది.

# ఇంటింటికీ వీడియో కాన్ఫరెన్స్ : సీఎం

రావా ప్రతినిధి, విశాఖపట్నం : రాష్ట్రంలో ప్రతి ఇంటికి వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. దీనివల్ల ప్రతి ఒక్కరితో నేరుగా మాట్లాడి.. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుతోపాటు సమస్యలు తెలుసు కునే వీలుంటుందన్నారు. ఇందుకోసం రూ.500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు.



ఆంధ్రా యూనివర్సిటీలో ఏర్పా టు చేస్తున్న సెంటర్ ఫర్ ఓపెన్ ఇనోన వేషన్‌కు సీఎం ఆదివారం మధ్యాహ్నం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏయూ, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా (బర్కిలీ) మధ్య ఎంవోయూపై సీఎం సమక్షంలో సంబంధిత అధికారులు సంతకాలు చేశారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ కాలిఫోర్నియా యూనిర్సిటీతో ఏయూ కుదుర్చుకున్న ఒప్పందం రాష్ట్రంలో నూతన శకానికి నాంది పలుకనుందన్నారు. స్మార్ట్ సిటీ విశాఖలో కల్పించాల్సిన సౌకర్యాలపై బర్కిలీ వర్సిటీ విద్యార్థులు అధ్యయనం చేయడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ కె.హరిబాబు, సీఎస్ కృష్ణారావు, బర్కిలీ, స్టాన్‌ఫోర్ట్ యూనివర్సిటీల ప్రొఫెసర్లు డార్విన్, టెరీ, ఏయూ వీసీ జీఎస్ఎన్ రాజు, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి సుమిత్ర దావ్రా తదితరులు పాల్గన్నారు.

# ప్రజాకవి అద్దేపల్లి కన్నుమూత

రావాప్రతినిధి, కాకినాడ : ప్రజాకవి, ప్రముఖ సాహితీ విమర్శకుడు డాక్టర్ అద్దేపల్లి రామమోహన్‌రావు(80) బుధవారం కన్నుమూశారు. ప్రొస్టేట్ క్యాన్సర్‌తో బాధ పడుతూ కొద్దిరోజులుగా కాకినాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో బుధవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. గత సెప్టెంబరు 6న 80వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న ఆయన కొద్దిరోజుల వ్యవధిలోనే తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు ఉన్నారు. వారిలో అద్దేపల్లి ప్రభు కథకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అద్దేపల్లి ప్రభు కథకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అద్దేపల్లి మృతికి పలువురు సాహితీవేత్తలు, అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం సాహిత్య లోకానికి తీరని లోటని పేర్కొన్నారు. రామమోహన్‌రావు అంత్యక్రియలు గురువారం నిర్వహించారు.



మచిలీపట్నంలో జన్మించిన అద్దేపల్లి కృష్ణాజిల్లా మచిలీపట్నంలో ఓ సాధారణ కుటుంబంలో జన్మించిన అద్దేపల్లి అక్కడే పెరిగారు. ఆయన తండ్రి టైపిస్టుగా పనిచేసేవారు. తొమ్మిదిమంది సంతానంలో అద్దేపల్లి టైపిస్టుగా పనిచేసేవారు. తొమ్మిది మంది సంతానంలో అద్దేపల్లి పెద్దవారు. మచిలీపట్నంలోనే పాఠశాల, కళాశాల విద్యను పూర్తి చేసుకున్నారు. తర్వాత తెలుగు సాహిత్యంలో పోస్టు గ్రాడ్యుయేషన్‌ను తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విద్యాలయంలో 1960-62లో పూర్తిచేశారు. అభ్యుదయ విప్లవ కవిత్వాలు- సిద్ధాంతాలు- శిల్పరీతులు అంశంపై పీహెచ్‌డీ పట్టా పొందారు. తెలుగు ఉపాధ్యాయునిగా పశ్చిమగోదావరి జిల్లాలో 1970 వరకు పనిచేశారు. తర్వాత ఎంఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా ఉద్యోగం రావడంతో కాకినాడ వచ్చేశారు. ఉద్యోగ విరమణ తర్వాత కూడా కాకినాడలో ఉండిపోయారు. అద్దేపల్లి మృతికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు.

# హీరో కాదు జీరో..



రావా ప్రతినిధి, కాకినాడ : సినీనటుడు నందూరి ఉదయ్‌కిరణ్ నిజజీవితంలో అనేకమంది పాలిట విలన్‌గా తయారైనట్లు అనేక వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ఇటీవల బార్‌లో వస్తువులను ధ్వంసం చేసి సిబ్బందిపై దాడికి కూడా పాల్పడడంతో అతనిపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో టూ టౌన్ పోలీసులు బుధవారం అతడిని అరెస్టు చేశారు. టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ డీఎస్ చైతన్యక అష్ణ వివరాలు తెలిపారు. కాకినాడ భానుగుడి ప్రాంతానికి చెందిన ఓ మహిళ తన కుమారుడి ఉద్యోగం కోసం ఉదయ్‌కిరణ్‌కు గతేడాది మే నెలలో రూ.2 లక్షలు ఇచ్చింది. అప్పటి నుంచి ఉద్యోగం కోసం అడుగుతున్నా, ఉదయ్ కిరణ్ నుంచి సరైన సమాధానం లేదు. దీంతో ఆమె బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. స్థానిక ఇబ్రహీం వీధికి చెందిన మరో మహిళ, ఆమె సోదరుడు కూడా అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2006లోనే ఉదయ్ కిరణ్ కాకినాడకు చెందిన ఓ వ్యక్తిపై

## వెలుగు చూస్తున్న ఉదయ్‌కిరణ్ మోసాలు

దాడి చేసి, సొమ్ము దోపిడీ చేయడంతో త్రీ టౌన్ క్రైం పోలీసులు అతడిపై సస్పెక్ట్ షీట్ తెరిచారు. దీంతో అతడు 2007లో హైదరాబాద్‌కు మకాం మార్చాడు. తనకు సినీ, రాజకీయ రంగాల్లో ప్రముఖులతో పరిచయాలున్నాయంటూ పలువురిని మోసగించాడు. మూడేళ్ల క్రితం స్థానిక ఇబ్రహీం వీధికి చెందిన ఈలి శారదా భవాని, ఆమె సోదరుడు షిర్డీ వెళ్తున్న సమయంలో రైలులో ఉదయ్ కిరణ్ పరిచయమయ్యాడు. శారదా భవాని ఎంకాం బీఈడీ చేసినట్టు అతనితో చెప్పింది. హైదరాబాద్‌లోని సినీ స్టూడియోలో అకౌంటెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని, నెలకు రూ.50 వేల జీతం వస్తుందని ఆమెను నమ్మించాడు. దీంతో ఆమె అతడికి రూ.3 లక్షలు ఇచ్చింది. ఆ తర్వాత ముఖం చాటేయడంతో అతడి కోసం గాలించింది. హైదరాబాద్‌లో ఉన్నాడని తెలుసుకుని అక్కడకు వెళ్లి నిలదీసింది. చంపుతానని అతడు బెదిరించడంతో ఆమె భయపడి, వెనక్కు తగ్గింది. రెండు రోజుల క్రితం కాకినాడ వచ్చిన అతడు.. శారదా భవానికి కనిపించడంతో రోడ్డుపైనే నిలదీసింది. అతడు ఆమెపై దాడి చేసి, ఆమె వద్ద ఉన్న రూ.2 వేలు దోచుకున్నాడు. దీంతో ఆమె టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అదేరోజు రాత్రి జీఆర్‌టీ గ్రాండ్ బార్ అండ్ రెస్టారెంట్‌లో అలజడి సృష్టించాడు. దీంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే తనను అభాసుపాలు చేస్తున్న మీడియాపై రూ.100 కోట్లకు పరువునష్టం దావా వేస్తానంటూ నిందితుడు ఉదయ్ కిరణ్ విరుచుకుపడ్డాడు. బుధవారం కాకినాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ చైతన్య క అష్ణ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉదయ్ కిరణ్ పరుష పదజాలంతో వీరంగం స అష్టించాడు. తనకు రాజకీయ, సినీ ప్రముఖుల అండదండలున్నాయని, తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న మీడియాను, తప్పుడు కేసులు బనాయించిన పోలీసులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదంటు ఆగ్రహం వ్యక్తం చేశాడు. విచారణలో అతడిపై హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కూడా కేసులున్నట్టు తేలింది.

చిన్న పిల్లలకు డ్రగ్స్ అలవాటు చేస్తూ, యాంటీ నార్కొటిక్ సెల్ పోలీసులకు పట్టుబడ్డాడు. నైజీరియాకు చెందిన వ్యక్తితో పాటు ఉదయ్ కిరణ్‌ను కూడా పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపారు. ఆ శాఖలోని ఓ అధికారి అతడిని ఇంతకాలం కాపాడినట్టు తెలుస్తోంది. అతడిపై అందిన ఫిర్యాదుల మేరకు చీటింగ్, దాడి కేసులు నమోదు చేసి, అరెస్టు చేసినట్టు ఇన్‌స్పెక్టర్ డీఎస్ చైతన్య కఅష్ణ తెలిపారు. అతడి రక్త నమూనాలను వైద్య పరీక్షల కోసం పంపామని, డ్రగ్స్ వాడినట్టు రుజువైతే ఆ కేసు కూడా నమోదు చేస్తామని చెప్పారు.

# మెక్సికోలో నదిలో పడిన బస్సు.. 20 మంది మృతి

మెక్సికోలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి నదిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 20 మంది మ అతి చెందగా, మరో 25 మంది గాయపడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. వెరాక్రూస్ ప్రాంతంలో 45 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి వంతెన రెయిలింగ్‌ను ఢీకొని అటోయక్ నదిలో పడిపోయింది. సమాచారం అందుకున్న సహాయ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రుల్ని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రయాణికులంతా కమరోన్, కోర్డోబా ప్రాంతాలను చెందిన ఫుట్‌బాల్ క్రీడాకారులేనని అధికారులు తెలిపారు.

# ఏపీకీ బాబే బ్రాండ్ అంబాసిడర్

హైదరాబాద్ : తెలంగాణకు హైదరాబాద్ బ్రాండ్ అయితే.. ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే బ్రాండ్ అని కేంద్ర మంత్రి వెంక్యానాయుడు అన్నారు. విశాఖలో జరుగుతున్న భాగస్వామ్య సదస్సులో ఆయన పాల్గన్నారు. ఈ సందర్భంగా సన్‌రైజ్ ఏపీ - విజన్ 2029పై నిర్వహించిన చర్చలో ఆయన పాల్గన్నారు. భాగస్వామ్య సదస్సులో 41 దేశాల పాల్గనడం సానుకూల సంకేతమన్నారు. విదేశీ పెట్టుబడుల చూపు భారత్‌పై ఉందని, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ఇండియాను బలీయమైన ఆర్థిక శక్తిగా గుర్తించాయన్నారు. ఏపీలో విశాఖ, కాకినాడ, తిరుపతి నగరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మొత్తం 28 పట్టణాలను అమృత్, ఒక నగరాన్ని వారసత్వ నగరంగా ఎంపిక చేసినట్లు వెంకయ్యనాయుడు తెలిపారు. పెట్టుబడుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు మంచి ఫెర్ఫార్మర్, రిఫార్మర్ అని మంత్రి కొనియాడారు.

# ఏపీతో కలసి పనిచేస్తాం : ఏడీబీ డైరెక్టర్

హైదరాబాద్ : విశాఖ-చెన్నై కారిడార్ నిర్మాణంలో ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేస్తామని ఏడీబీ డైరెక్టర్ తెరేసోఖో అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుత.. వీసీఐసీ పరిధిలో విశాఖ-కాకినాడ, కంకిపాడు-గన్నవరం, ఏర్పేడు-కాళహస్తి పారిశ్రామిక నోడ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. వీసీఐసీ ఏర్పాటుకు 840 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం కూడా అందిస్తామన్నారు. వీసీఐసీతో శ్రీకాకుళం నుంచి శ్రీకాళహస్తి వరకు ఏపీ ముఖచిత్రం మారిపోతుందని తెరేసోఖో చెప్పారు.

## సరి-బేసి విధానంపై
# జోక్యం చేసుకోం
### ఢిల్లీ హైకోర్టు స్పష్టీకరణ

ఢిల్లీ : వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఢిల్లీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సరి- బేసి విధానంపై జోక్యం చేసుకోబోమని ఢిల్లీ హైకోర్టు స్పష్టంచేసింది. ఈ పద్ధతిని ఈ నెల 15 వరకు కొనసాగించవచ్చుని, ప్రభుత్వానికి సూచించింది. సరి-బేసి విధానం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని కొంతమంది హైకోర్టులో పిటిషన్లు వేశారు. జనవరి 1న ప్రారంభమైన ట్రయల్‌రన్ జనవరి 15తో ముగుస్తుంది. శుక్రవారం సరి-బేసి విధానం అమలు ముగిసిన తర్వాత నగరంలో 15 రోజుల కాలుష్య స్థాయిలకు సంబంధించిన సమచారాన్ని పరిశీలిస్తారు. ప్రస్తుత విధానంతో నగరంలో వాహనాల కాలుష్యం 50 శాతం తగ్గిందని ఢిల్లీ ప్రభుత్వం వెల్లడించింది.

# పోలీసు కస్టడీకి మల్లాది విష్ణు

విజయవాడ లీగల్ : కల్తీ మద్యం కేసులో నిందితుడు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణును నాలుగు రోజులపాటు పోలీసు కస్టడీకి అనుమతిస్తూ రెండో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ డి.లక్ష్మి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కృష్ణలంకలోని స్వర్ణ బార్‌లో కల్తీ మద్యం తాగి ఐదుగురు మృతి చెందిన ఘటనలో బార్ యజమానులు,



అందులో పనిచేసే సిబ్బందితో కలిపి మొత్తం 15 మందిని నిందితులుగా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. తొమ్మిదో నిందితుడు విష్ణును పోలీసులు ఈ నెల 8న అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. విష్ణును ఈ నెల 14 నుంచి 17 వరకు పోలీసు కస్టడీకి న్యాయమూర్తి అనుమతించారు. ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల్లోపు విచారించాలని, ఆయన న్యాయవాదిని లేదా కుటుంబ సభ్యులను అనుమతి ంచవచ్చని పేర్కొన్నారు. కాగా, బెయిల్ కోసం విష్ణు పెట్టుకున్న పిటిషన్‌ను ఈ నెల 19కి వాయిదా వేస్తూ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఆర్.నిరంజన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# జంపని సేవలు అభినందనీయం





రావా ప్రతినిధి, గుంటూరు : సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గత గురువారం చిలకలూరి పేట తహశీల్దారు కార్యాలయం ప్రాంగణంలో దాత జంపని భాస్కరరావు సహకారంతో నిర్మించిన రెడ్ క్రాస్ సొసైటీ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ షేక్ జానీమూన్, జిల్లా కలెక్టర్ శ్రీ కాంతిలాల్ దండేతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ సమాజానికి తన వంతు సహాయం అందించాలనే సంకల్పంతో తన సొంత ఖర్చుతో 6 లక్షల రూపాయలు వెచ్చించి రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి జంపని భాస్కరరావు చేసిన కృషి అభినందనీయమన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చేపట్టే సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ ప్రాంత సేవా కార్యక్రమాలకు నూతనంగా నిర్మించిన రెడ్ క్రాస్ భవనం నిలయంగా ఉంటుందన్నారు. ఈ ప్రాంతం జాతీయ రహదారికి సమీపంలో ఉన్నందున ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయని, ఆ సమయంలో బాధితులకు రక్తం అవసరం ఉంటుందన్నారు. చిలకలూరిపేటలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ షేక్ జానీమూన్ మాట్లాడుతూ ఎంతో మంది సంపాదిస్తారుగాని, కొంతమంది మాత్రమే తమ పంపాదనలో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తారని, దీనికి జంపని భాస్కరరావు మంచి ఉదాహరణ అని అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్‌క్రాస్ సొటైటీ అధ్యక్షులు కాంతిలాల్ దండే మాట్లాడుతూ సామాజిక అవసరాలలో ముఖ్యమైనది రక్తదానం అని, ఎక్కువ సంఖ్యలో వైద్య శిబిరాలు నిర్వహించి రక్త సేకరణ చేపట్టాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ పెద్ద ఎత్తున ప్రజలు, విద్యార్థులు సభ్యులుగా చేరాలన్నారు. సేవా ఫలలను ప్రజలకు మరింత అందించేలా రెడ్‌క్రాస్ సొసైటీ కృషి చేయాలన్నారు. శాసనమండలి సభ్యులు ఎంఎస్ రామకృష్ణ మాట్లాడుతూ సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎనలేనివని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గంచి చెంచుకుమారి, ఏఎంజీ రెసిడెంట్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి, మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు, తహశీల్దారు టిసిహెచ్ వెంకయ్య, చిలకలూరిపేట ఏఎంసి చైర్మన్,సదాశివరావు, రెడ్ క్రాస్‌సభ్యులు, ఎఎంసి విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# సిరీస్ ఓడినా.. గెలిచినా

## రెండు జట్ల ర్యాంకుల్లో మార్పులుండవ్



**దుబాయ్ :** ఆస్ట్రేలియా-టీమిండియాల మధ్య త్వరలో ప్రారంభం కానున్న వన్డే సిరీస్‌లో ఇరు జట్లు సిరీస్‌ను కోల్పోయినా వారి వారి ర్యాంకింగ్స్‌లో ఎటువంటి మార్పులు చోటు చేసుకునే అవకాశం లేదు. ఈ సిరీస్‌లో ఆసీస్ ఐదు వన్డేలను కోల్పోయినా ర్యాంకింగ్స్‌లో మాత్రం అగ్రస్థానంలో ఉంటుంది. ప్రస్తుతం 127 పాయింట్లతో ఉన్న ఆసీస్ మొత్తం మ్యాచ్‌ల్లో ఓటమి పాలైనా టీమిండియా కంటే ఒక పాయింటు ఎక్కువగానే ఉండి తొలి స్థానంలో నిలుస్తుంది. మరోపక్క 114 పాయింట్లతో ఉన్న టీమిండియా రెండో ర్యాంకును నిలుపుకోవాలంటే కనీసం ఒక వన్డేలో గెలిస్తే సరిపోతుంది. ఒకవేళ టీమిండియా మాత్రం మొత్తం మ్యాచ్‌లను ఓడిపోయిన పక్షంలో నాల్గో ర్యాంకుకు పడిపోయే ప్రమాదం ఉంది. ఇదిలా ఉండగా ముగ్గురు భారత ఆటగాళ్లు వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-10 లో కొనసాగుతుండటం విశేషం. విరాట్ కోహ్లి రెండో స్థానంలో ఉండగా, ఎంఎస్ ధోని,శిఖర్ ధవన్ వరసుగా ఆరు, ఏడు స్థానాలో ఉన్నారు. ఇరు జట్ల పరంగా చూస్తే కోహ్లి మెరుగైన ర్యాంకింగ్స్‌లో ఉండగా, ప్రస్తుతం ఉన్న ఆసీస్ జట్టు మొత్తంగా చూస్తే మ్యాక్స్ వెల్ 10వ స్థానంలో ఉన్నాడు.

## జల్లికట్టుకు అనుమతిపై సుప్రీంలో ఆరు పిటిషన్లు

**ఢిల్లీ :** జల్లికట్టుకు అనుమతిపై సోమవారం సుప్రీంకోర్టులో ఆరు పిటిషన్లు దాఖలు అయ్యాయి. జల్లికట్టుకు అనుమతిని సవాల్ చేస్తూ పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై మంగళవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇటీవలే జల్లికట్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమిళులకు ఎంతో ప్రీతిపాత్రమైన జల్లికట్టును పొంగల్ పండుగల్లో జరుపుకోనిదే సందడే ఉండదని భావిస్తారు. జల్లికట్టు నిబంధనలను సడలించి క్రీడా నిర్వహణకు అనుమతి ఇవ్వాలని రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీలు, ప్రజలు ఏడాదిన్నరగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అన్ని పార్టీలతోపాటు అధికార బీజేపీ నేతల నుంచి సైతం ఒత్తిళ్లు పెరగడంతో దిగొచ్చిన కేంద్రం ఇటీవలే జల్లికట్టుకు షరతులతో కూడిన అనుమతులను జారీచేసింది. దీన్ని వ్యతిరేకిస్తూ జంతుప్రేమికులు మళ్లీ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.

## ఏపీ నుంచి దరఖాస్తే రాలేదు

ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క ప్రభుత్వ కళాశాలకూ దరఖాస్తు రాలేదు. రాష్ట్రంలో ప్రస్తుతం 11 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. విజయనగరం, పశ్చిమగోదావరి జిల్లాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలలు లేవు. అందుకని విజయనగరం, ఏలూరు జిల్లా ఆస్పత్రుల్ని ఉన్నతీకరించి వైద్య కళాశాలుగా మార్చాలన్న ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. అయితే ప్రస్తుత ప్రభుత్వం దీనికి ససేమిరా అంటోంది. ప్రస్తుత పరిస్థితుల్లో రూ.300 కోట్లు వెచ్చించే పరిస్థితుల్లో లేమని, దీనికంటే జిల్లా ఆస్పత్రుల్ని ప్రైవేటు కంపెనీలకు లీజుకివ్వడమే మేలని భావిస్తోంది. అందులో భాగంగానే చిత్తూరు జిల్లా ఆస్పత్రిని అపోలోకు లీజుకివ్వడం తెలిసిందే.

## టీ 20తో టెస్టు క్రికెట్‌కు ముప్పు
### : ఫికా ఆందోళన

**మెల్‌బోర్న్ :** ఐపీఎల్, బిగ్ బాష్ లాంటి టి20 లీగ్‌లు భవిష్యత్‌లో టెస్టు క్రికెట్‌కు తీరని నష్టాన్ని కలగజేయడం ఖాయమని అంతర్జాతీయ క్రికెటర్ల సంఘం సమాఖ్య (ఫికా) సీఈవో టోనీ ఐరిష్ ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే టెస్టు ఫార్మాట్‌లో ఐసీసీ విప్లవాత్మక మార్పులు చేపట్టకపోతే ముమ్ముందు ద్వైపాక్షిక టెస్టు క్రికెట్ కనుమరుగైనా ఆశ్చర్యం లేదని అన్నారు. అయితే ప్రస్తుత భవిష్యత్ పర్యటనల కార్యక్రమం 2019లో ముగుస్తుంది కాబట్టి అప్పటిదాకా ఎలాంటి మార్పులు చేయలేమని ఐసీసీ సీఈవో డేవ్ రిచర్డ్‌సన్ అభిప్రాయపడ్డారు. ‘2019 వరకు వేచిచూస్తే ద్వైపాక్షిక క్రికెట్ ప్రమాదంలో పడుతుంది. క్రిస్ గేల్, డ్వేన్ బ్రేవో జాతీయ జట్టుకు ఆడకుండా ఫ్రీలాన్స్ క్రికెట్‌ను కొనసాగిస్తున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే టి20 లీగ్‌ల్లో ఆడేందుకే మొగ్గు చూపిస్తామని చాలా మంది క్రికెటర్లు మాతో చెబుతున్నారు. ఆటగాళ్లకు డబ్బులు ఇచ్చే దేశాల్లో టెస్టులకు ఢోకా ఉండదు. కానీ చాలా దేశాల్లో ఇలాంటి పరిస్థితి కనిపించదు’ అని ఐరిష్ అన్నారు.

## కొనసాగుతున్న చమురు ధరల పతనం

**న్యూఢిల్లీ :** అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పతనం కొనసాగుతోంది. భారీగా పడిపోయిన ధరలతో ముడి చమురు ఇప్పుడు అధికారికంగా మినరల్ వాటర్ కంటే చవకైంది. గతవారం 11.5 సంవత్సరాల కనిష్ట స్థాయికి దిగివచ్చిన ముడి చమురు ధరలు మరింతగా పతనమయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 29.24 డాలర్లకు (రూ.1,956.45) తగ్గింది. దీంతో లీటర్ క్రూడాయిల్ ధర రూ. 12కు చేరింది. లీటర్ మినరల్ వాటర్ కంటే ఇది 20 శాతం తక్కువ. మినరల్ వాటర్ బాటిల్ ధర రూ. 15గా ఉంది. ఈ నెల 7న బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర రూ. 159 డాలర్లకు చేరింది. డిమాండ్‌ను మించిన సరఫరాకు భారీగా పేరుకుపోయిన నిల్వలు తోడవటంతో ముడిచమురు రేట్లు భారీగా పతనమవుతున్నాయి. క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుంకాలు తగ్గించకపోవడంతో వినియోగదారులకు ఊరట లభించడం లేదు. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 59.35, లీటర్ డీజిల్ ధర రూ. 45గా ఉంది.

### రెండో టీ 20లో జింబాబ్వేపై
## ఆఫ్ఘనిస్థాన్ సంచలన విజయం

షార్జా: నాణ్యమైన ప్రత్యర్థి ఎదురైనా... ఏమాత్రం తడబాటు లేకుండా ఆడిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఓపెనర్ మొహమ్మద్ షెహజాద్ (67 బంతుల్లో 118 నాటౌట్‌బీ 10 ఫోర్లు, 8 సిక్సర్లు) రెండో టి20 మ్యాచ్‌లో సంచలన ప్రదర్శన చేశాడు. జింబాబ్వే బౌలింగ్‌ను ఊచకోత కోస్తూ ఫోర్లు, సిక్సర్లతో పరుగుల వరద పారించాడు. దీంతో షార్జా క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్థాన్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 215 పరుగులు చేసింది. షెహజాద్ 52 బంతుల్లోనే సెంచరీ చేయడం విశేషం. ఘని (5), అస్గర్ (18), కరీమ్ (12) విఫలమైనా... షెహజాద్ మాత్రం చివరి వరకు ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా నిలిచాడు. కీలక భాగస్వామ్యాలను నెలకొల్పుతూ ప్రతి బంతిని పరుగుగా మల్చడంతో ఆఫ్ఘన్ రన్‌రేట్ వేగంగా పరుగెత్తింది. చివర్లో ధాటిగా ఆడిన నబీ (12 బంతుల్లో 22బీ 1 ఫోర్, 2 సిక్సర్లు) షెహజాద్‌తో ఐదో వికెట్‌కు 47 పరుగులు జత చేశాడు. ఆఫ్ఘన్ బ్యాట్స్‌మన్ వీరబాదుడును అడ్డుకోలేకపోయిన జింబాబ్వే బౌలర్లు పదేపదే వైడ్లు వేయడం... ఫీల్డింగ్‌లోనూ ఒత్తిడికి లోనై సులభంగా అందుకోవాల్సిన క్యాచ్‌లను జారవిడిచి భారీ స్కోరుకు కారకులయ్యారు.

## వివాదంలో అండర్ -19 క్రికెట్ కెప్టెన్

**పాట్నా :** భారత అండర్-19 క్రికెట్ జట్టు కెప్టెన్ ఇషాన్ కిషన్ వివాదంలో ఇరుక్కున్నాడు. మంగళవారం సాయంత్రం కంకర్‌బాగ్‌లో తాను ప్రయాణిస్తున్న కారు ఓ ఆటో రిక్షాను ఢీకొట్టడంతో వివాదం చోటు చేసుకుంది. సంఘటన తర్వాత తండ్రి ప్రణబ్ పాండేతో కలిసి గొడవకు దిగడంతో పోలీసులు క్రికెటర్‌ను అరెస్ట్ చేశారని కథనాలు వచ్చాయి. అయితే కంకర్‌బాగ్ పోలీసు స్టేషన్ ఇన్‌చార్జ్ విజయ్ కుమార్ మిశ్రా ఈ కథనాలను ఖండించారు. యాక్సిడెంట్ జరిగింది వాస్తవమే అయినా.. ఇరువర్గాలు సమస్యను అక్కడికక్కడే పరిష్కరించుకున్నాయని తెలిపారు. ‘ఎలాంటి అరెస్టులుగానీ, ఎఫ్ఐఆర్‌లుగానీ లేవు. ఇరువర్గాలు స్టేషన్ బయటే ఓ అవగాహనకు వచ్చాయి. యాక్సిడెంట్ జరిగినప్పుడు కిషన్ తండ్రి ప్రణబ్ వాహనాన్ని నడుపుతున్నారు. రిక్షాలో ఉన్న మహిళకు స్వల్ప గాయాలయ్యాయి’ అని మిశ్రా వివరించారు. మరోవైపు యాక్సిడెంట్ గురించి ఆందోళన లేదని, క్రికెటర్ యథావిధిగా తన ప్రాక్టీస్‌కు వెళ్లిపోయాడని బిహార్ క్రికెట్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి నీరజ్ సింగ్ వెల్లడించారు.

# బ్రిస్బేన్ ఓపెన్ విజేతలు సానియా-హింగిస్ ద్వయం

**ఫైనల్లో కెర్బర్-పెట్కోవిచ్ జంటపై గెలుపు**



**బ్రిస్బేన్ :** భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా, స్విట్జర్లాండ్ మేటి క్రీడాకారిణి మార్టినా హింగిస్ టైటిల్‌తో కొత్త ఏడాదినిప్రారంభించారు. బ్రిస్బేన్ ఓపెన్ టోర్నమెంట్‌లో ఈ ఇండో-స్విస్ ద్వయం విజేతగా నిలిచింది. ఈ నెల 9వ తేదీ జరిగిన మహిళల డబుల్స్ ఫైనల్లో టాప్ సీడ్ సానియా మీర్జా-మార్టినా హింగిస్ జోడీ 7-5, 6-1తో ఎంజెలిక్ కెర్బర్-ఆండ్రియా పెట్కోవిచ్ (జర్మనీ) జంటపై విజయం సాధించింది. విజేతగా నిలిచిన సానియా జంటకు 45,990 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 30 లక్షల 76 వేలు)తోపాటు 470 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. జోడీగా సానియా-హింగిస్‌లకిది వరుసగా ఆరో టైటిల్. గతేడాది యూఎస్ ఓపెన్, గ్వాంగ్‌జూ, వుహాన్, బీజింగ్, డబ్ల్యూటీఏ ఫైనల్స్ టైటిల్స్ సాధించిన సానియా-హింగిస్ ఈ ఏడాది ఆడిన తొలి టోర్నీలోనే విజేతగా నిలిచారు. ఓవరాల్‌గా సానియా-హింగిస్ జంటకిది 10వ డబుల్స్ టైటిల్. సానియా కెరీర్‌లో ఇది 33 వ డబుల్స్ టైటిల్ కాగా... హింగిస్‌కు 51వది. ఈ ఇండో-స్విస్ జోడీకిది వరుసగా 26వ విజయం. మరోవైపు సానియా డబుల్స్ కెరీర్‌లో ఇది 401వ గెలుపు, హింగిస్‌కు 382వ విజయం. 69 నిమిషాలపాటు జరిగిన ఫైనల్లో సానియా-హింగిస్ రెండు ఏస్‌లు సంధించి, ఒక డబుల్ ఫాల్ట్ చేసింది. ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదు సార్లు బ్రేక్ చేసి, తమ సర్వీస్‌ను రెండుసార్లు కోల్పోయింది. తొలి సెట్‌లో ఒకదశలో సానియా జంట 2-4తో వెనుకబడింది. అయితే వెంటనే తేరుకున్న ఈ ఇండో-స్విస్ జంట స్కోరును 4-4తో సమం చేసింది. ఆ తర్వాత 12వ గేమ్‌లో ప్రత్యర్థి జంట సర్వీస్‌ను బ్రేక్ చేసిన సానియా-హింగిస్ ద్వయం తొలి సెట్‌ను 43 నిమిషాల్లో దక్కించుకుంది. ఇక రెండో సెట్‌లో ప్రపంచ నంబర్‌వన్ జంటకు ఎదురులేకపోయింది. పూర్తి సమన్వయంతో ఆడిన సానియా-హింగిస్ ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసి తమ సర్వీస్‌ను నిలబెట్టుకొని విజయాన్ని ఖాయం చేసుకుంది. బ్రిస్బేన్ ఓపెన్ టైటిల్‌ను నెగ్గడం సానియా, హింగిస్‌లకిది రెండోసారి. గతేడాది సబైన్ లిసికి (జర్మనీ) భాగస్వామిగా హింగిస్ టైటిల్ నెగ్గగా... 2013లో బెథానీ మాటెక్ సాండ్స్ (అమెరికా) భాగస్వామిగా సానియా ఈ టైటిల్‌ను తొలిసారి సొంతం చేసుకుంది. 1994 తర్వాత మహిళల డబుల్స్‌లో ఓ జంట వరుసగా 26 మ్యాచ్‌లు నెగ్గడం ఇదే ప్రథమం. చివరిసారి 1994లో నటాషా జ్వెరెవా (బెలారస్)-గీగీ ఫెర్నాండెజ్ (అమెరికా) ద్వయం వరుసగా 28 మ్యాచ్‌లు గెలిచింది.

## సానియా-హింగిస్ ప్రపంచ రికార్డు



**సిడ్నీ :** సానియా మీర్జా (భారత్)-మార్టినా హింగిస్ (స్విట్జర్లాండ్) జంట మహిళల డబుల్స్‌లో వరుస విజయాలతో ప్రపంచ రికార్డు నెలకొల్పింది. గత గురువారం జరిగిన సిడ్నీ ఇంటర్నేషనల్ మహిళల డబుల్స్ సెమీఫైనల్స్ మ్యాచ్ లో శ్వేదోవా-ఓలారు జోడిపై 4-6, 6-3, 10-8తేడాతో నెగ్గడం ద్వారా వరుసగా 29 మ్యాచ్ ల్లో విజయాలు సాధించిన తొలి జోడీగా సానియా-హింగిస్ రికార్డు సృష్టించారు. ఈ గెలుపుతో ఇండో-స్విస్ ద్వయం సిడ్నీ ఓపెన్‌లో ఫైనల్లోకి దూసుకెళ్లింది. బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్ సానియా-హింగిస్ జోడీ 6-2, 6-3తో చెన్ లియాంగ్-పెంగ్ షుయె (చైనా) జంటను ఓడించి 1994లో గీగీ ఫెర్నాండెజ్ (ప్యూర్టోరికో-అమెరికా), నటాషా జ్వెరెవా (బెలారస్) జంట నెలకొల్పిన 28 వరుస విజయాల రికార్డును సమం చేసిన విషయం విదితమే.

### ముస్రో బీభత్సం..
## శ్రీలంకపై న్యూజిలాండ్ విజయం
### టీ 20 సిరీస్ క్లీన్‌స్వీప్

**ఆక్లాండ్ :** దుమ్మురేపే బ్యాటింగ్‌తో చెలరేగిన న్యూజిలాండ్ జట్టు... శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను క్లీన్‌స్వీప్ (2-0) చేసింది. కొలిన్ మున్రో (14 బంతుల్లో 50 నాటౌట్‌బీ 1 ఫోర్, 7 సిక్సర్లు), మార్టిన్ గప్టిల్ (25 బంతుల్లో 63బీ 6 ఫోర్లు, 5 సిక్సర్లు)ల సంచలన ఆటతీరుతో ఆదివారం జరిగిన రెండో మ్యాచ్‌లోనూ కివీస్ 9 వికెట్ల తేడాతో లంకను చిత్తు చేసింది. ఈడెన్ పార్క్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో... టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లంక 20 ఓవర్లలో 8 వికెట్లకు 142 పరుగులు చేసింది. మ్యాథ్యూస్ (49 బంతుల్లో 81 నాటౌట్‌బీ 7 ఫోర్లు, 4 సిక్సర్లు), దిల్షాన్ (26 బంతుల్లో 28బీ 4 ఫోర్లు)లు మినహా మిగతా వారు విఫలమయ్యారు. ఇలియట్ 4, సాంట్నెర్, మిల్నే చెరో రెండు వికెట్లు తీశారు. తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన కివీస్‌ను లంక బౌలర్లు నిలువరించలేకపోయారు. దీంతో ఆతిథ్య జట్టు కేవలం 10 ఓవర్లలోనే వికెట్ నష్టానికి 147 పరుగులు చేసి నెగ్గింది. ఓపెనర్లు గప్టిల్, విలియమ్సన్ (21 బంతుల్లో 32 నాటౌట్‌బీ 3 ఫోర్లు) ధాటిగా ఆడుతూ 40 బంతుల్లోనే తొలి వికెట్‌కు 89 పరుగులు జోడించి శుభారంభాన్నిచ్చారు. తర్వాత మున్రో సిక్సర్లతో విధ్వంసం స అష్టించాడు. ఎదుర్కొన్న ప్రతి బంతిని బౌండరీ లైన్ దాటించేందుకు ప్రయత్నించాడు. ఫలితంగా 14 బంతుల్లోనే అర్ధసెంచరీ చేశాడు. టి20ల్లో ఇది రెండో ఫాస్టెస్ట్ అర్ధసెంచరీ కాగా, కివీస్ తరఫున వేగవంతమైన అర్ధసెంచరీ. అంతకుముందు గప్టిల్ కూడా 19 బంతుల్లోనే 50 పరుగులు చేసినా.. మున్రో జోరు ముందు తన రికార్డు (కివీస్ తరఫున ఫాస్టెస్ట్ అర్ధసెంచరీ) 20 నిమిషాల్లోనే మరుగున పడిపోయింది. మున్రోకు ‘మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్’ అవార్డు లభించింది.

## కొత్త పాన్ నిబంధనతో నష్టపోతున్న బులియన్

**ముంబయి :** కొత్త పాన్ నిబంధనల కారణంగా ఆభరణాల విక్రయాల రంగం దేశ వ్యాప్తంగా 20 నుంచి 30 శాతం వరకు నష్టపోయిందని వర్తకులు పేర్కొన్నారు. కొత్త నిబంధనల ప్రకారం రెండు లక్షలకుపైబడిన కొనుగోళ్ళపై విధిగా పాన్ నంబరు వేయాలి. దీంతో లావాదేవీలు భారీగా తగ్గిపోయాయయి. సంఘటిత, అసంఘటిత రంగంలోని ఆభరణాల వ్యాపారం సాలీనా 3.5 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. అసంఘటిత రంగం నుంచే ఎక్కువ రాబడులు వస్తున్నాయి. నల్లధనాన్ని కట్టడి చేసే చర్యల్లో భాగంగా ప్రభుత్వం పన్ను రాబడులను పెంచేందుకు వివిధ సంస్కరణలు చేపట్టింది. అన్ని లావాదేవీలపై పాన్ నెంబరును వేయడాన్ని తప్పనిసరి చేసింది. బంగారు ఆభరణాల రంగంలో కూడా రెండు లక్షలకు పైబడిన కొనుగోళ్ళపై పాన్ నంబర్ వేయాలని షరతులు జారీ చేసింది. ఈ నిబంధనలన్నీ ఈ నెల 1వ తేదీ నుంచే అములోకి వచ్చాయి. అంతకు ముందు ఐదు లక్షల రూపాయలు దాటితే పాన్ నెంబర్ వేయాలన్న నిబంధనలను ప్రస్తుతం రూ.2 లక్షలకే కుదించారు. దీనితో ఎదురవుతున్న నష్టాలపై వర్తకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## ఉత్కంఠ పోరులో ఆసీస్ గెలుపు
### మొదటి వన్డేలో పోరాడి ఓడిన భారత్
### రోహిత్ సెంచరీ, కోహ్లి మెరుపులు వృథా

**పెర్త్ :** ప్రపంచ నంబర్ వన్ జట్టు ఆస్ట్రేలియాతో గత మంగళవారం జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఓటమిపాలైంది. ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా పెర్త్‌లోని వాకా స్టేడియంలో ఆతిథ్య జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచిన టీమిండియా 310 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆదిలోనే శిఖర్ ధవన్(9)ను తొలి వికెట్ రూపంలో కోల్పోయింది. కాగా, రోహిత్-కోహ్లిల ద్వయం ఆసీస్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటూ సుదీరంగా క్రీజ్ లో నిలిచారు. రోహిత్ శర్మ(171 నాటౌట్, 163 బంతుల్లో 13 ఫోర్లు, 7 సిక్సర్లు) చెలరేగిపోయి ఆసీస్ బౌలర్లను ఊచకోత కోయగా, విరాట్ కోహ్లి(91, 97బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. ఈ జంట రెండో వికెట్‌కు 207 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో పటిష్టస్థితికి చేరింది. అయితే జట్టు స్కోరు 243 వద్ద ఫాల్కనర్ బౌలింగ్ లో షాట్ కు యత్నించిన విరాట్ అవుటయ్యాడు. అనంతరం రోహిత్‌కు జత కలిసిన కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని స్కోరును ముందుకు తీసుకువెళ్లే క్రమంలో పెవిలియన్ చేరాడు. ధోని 13 బంతుల్లో 1 ఫోర్, 1సిక్స్ సాయంతో 18 పరుగులు చేసి మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. చివరి ఓవర్‌లో రవీంద్ర జడేజా(10) సాయంతో 14 పరుగులు రావడంతో టీమిండియా నిర్ణీత ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 309 పరుగులు చేసింది. కాగా, 310 పరుగుల లక్ష్య ఛేదనలో సఫలమైన ఆసీస్ కొన్ని బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఆసీస్ ఆటగాళ్లలో జార్జ్ బెయిలీ(112, 120 బంతుల్లో 7 ఫోర్లు 2 సిక్సర్లు), స్టీవ్ స్మిత్(149, 135 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించి ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించారు. టీమిండియా బౌలర్లలో బరిందర్ శ్రవణ్ మూడు వికెట్లు సాధించగా, అశ్విన్‌కు రెండు వికెట్లు దక్కాయి.

### రోహిత్ భారీ స్కోరు వృథా

పేస్‌కు స్వర్గధామమైన వాకా స్టేడియంలో రోహిత్ శర్మ అజేయంగా 171 పరుగులు సాధించాడు. కోహ్లితో కలసి రెండో వికెట్‌కు 207 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అయితే జట్టు ఓటమిపాలవడంతో అతని శ్రమ వృథా అయింది. కాగా, రోహిత్ ఆస్ట్రేలియాలో మూడో వన్డే సెంచరీ చేశాడు. అంతకుముందు భారత్ నుంచి వీవీఎస్ లక్ష్మణ్ ఒక్కడే ఆస్ట్రేలియా పిచ్ లపై మూడో సెంచరీలను సాధించాడు. ఈ మ్యాచ్‌తో ఆస్ట్రేలియాపై 19 వన్డే ఇన్నింగ్స్ లను పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ (1027) వెయ్యి పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఓవరాల్‌గా ఆస్ట్రేలియాపై రోహిత్ శర్మ స్ట్రైక్ రేట్ 95. 53 ఉండగా, అతని సగటు 68.00కు పైగా ఉండటం విశేషం. ఆస్ట్రేలియాపై రోహిత్ శర్మ అత్యధిక స్కోరు 209. రెండు జట్లు 200కు పైగా పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడం ఈ మ్యాచ్‌లో విశేషం.

## ప్రబల శక్తిగా భారత్ : జైట్లీ



**రావాప్రతినిధి, విశాఖపట్నం :** ఆరోగ్యకరమైన పోటీతత్వ సమాఖ్య వ్యవస్థతోనే ప్రపంచంలో ప్రబలమైన ఆర్థిక శక్తిగా భారతదేశం అవతరిస్తుంది. సహకార సమాఖ్య వ్యవస్థే కాదు.. దేశంలో పోటీతత్వ సమాఖ్య వ్యవస్థ పరిఢవిల్లాలి అని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ అన్నారు. సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆతిథ్యమిస్తున్న భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) 22న భాగస్వామ్య సదస్సును విశాఖపట్నంలో ఆదివారం అరుణ్‌జైట్లీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉందని, మనదేశానికి ప్రధాన పోటీదారుగా ఉన్న చైనాతో పాటు ఇతర ఆర్థిక వ్యవస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెప్పారు. ఆ మందగమనాన్ని అవకాశాన్ని చేసుకుని భారత్ అగ్రస్థానానికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. క్రూడాయిల్ ఇతర దిగుమతుల ధరలు తగ్గడం భారత్‌కు కలసివచ్చే అంశమన్న జైట్లీ.. ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి వేగం పుంజుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్రా పథకం ద్వారా 1.73 కోట్ల మంది సన్న, చిన్న కారు వ్యాపారులు ఎలాంటి హామీ లేకుండానే రుణాలు పొందారని ఆయన తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన స్టార్టప్ కంపెనీల సంస్కృతి మన ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరుస్తోందన్నారు. మహిళలు, ఎస్టీ, ఎస్టీ, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం త్వరలో స్టాండప్ ఇండియా కార్యక్రమాన్ని చేపడుతుందని జైట్లీ చెప్పారు. ప్రతి బ్యాంకు శాఖ మహిళా, ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో కనీసం ఎక్కరికైనా రుణ సౌకర్యం కల్పించడాన్ని తప్పనిసరి చేస్తామన్నారు. తాము ఒక దిశలో వెళుతున్నామని, ఇలాంటి సమయంలో దిశ మార్చుకోవడం కష్టం. అలాంటివి భరించలేమని, జీఎస్టీని ఉద్దేశించి పరోక్షంగా అన్నారు. ప్రతిపక్షం ఒత్తిళ్లకు తలగ్గి జీఎస్టీపై వెనకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి కేంద్ర అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆయన చెప్పారు. విభజన చట్టంలో పేర్కొన్న అన్ని హామీలను దశలవారీగా నెరవేరుస్తామన్నారు. చంద్రబాబు మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలకు కావల్సినంత భూమి, విద్యుత్, నీరు రాష్ట్రంలో ఉన్నాయన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, కార్మిక వివాదాలు లేకుండా చూస్తామని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే రాష్ట్రం 14 శాతం నుంచి 15 శాతం వృద్ధి సాధిస్తుందన్నారు.

# ఆంగ్ల పదజాలం వినియోగం

రోజూ వారీ జీవితంలో ఎదురయ్యే అనేక సంఘటనలు, పరిస్థితులు, ఇతరులతో కలిసి చేసే సంభాషణలు చాలా సరళీకృతంగా ఉండి ఎదుటి వారితో మంచి కమ్యూనికేషన్ ఏర్పడటానికి ఆంగ్ల పదజాల వినియోగం ఎంతో అవసరం. అందుకని మీకు తేలికగా సులభంగా అర్థమయ్యే రీతిలో ఆంగ్ల పదజాలాన్ని చక్కటి ఉదాహరణలతో, బమ్మలతో తెలుగు అర్థాలతో ఇక్కడ ఇస్తున్నాం. చాలా మంది విద్యార్థులే కాదు, విద్యా వేత్తలు, వివిధ వృత్తులలో ఉన్నవారు కూడా ఆంగ్లాన్ని మాట్లాడేందుకు తడబాటు చెందుతారు. ఎదుటి వారిని ప్రభావితంచేసేలా ఆంగ్లంలో మాట్లాడాలని చాలా మంది కోరుకుంటారు. ఎదుటి వాళ్ళకి నచ్చచెప్పాలని ఆలోచిస్తారు. కాని యువత భిన్నమైన అభిప్రాయాన్ని కలిగి ఉంటుంది. వారి లక్ష్యం వారి కెరీర్. విజయవంతంగా ఇంటర్వ్యూ చేసి ఉద్యోగం సంపాదించడమే వారి లక్ష్యంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో కమ్యూనికేషన్ అత్యం ప్రభావవంతమైన మాధ్యమం. విద్యా, వ్యాపార వర్గాల వారికి శక్తి వంతమైన ఆయుధం భాషా నైపుణ్యం. అబ్రహం లింకన్, అమితాబ్‌బచ్చన్, అర్నాబ్ గోస్వామి తదితరులను పరిశీలించండి. మన మదిలో ఏది వస్తే అదే మంచి కమ్యూనికేషన్. మీ కొక విషయం తెలుసా! అద్భుతమైన పదజాలాన్ని ఉపయోగిస్తు కమ్యూనికేషన్ జరిపే ఎగ్జిక్యూటివ్‌లే అత్యధిక వేతనాలు పొందుతున్నారని భారత్‌లో నిర్వహించిన ఒక సర్వే వెల్లడించింది. మంచి భాష, నైపుణ్యంపైనే ఒక వ్యక్తి విజయం ఆధారపడి ఉంటుంది. మీరు మాట్లాడే భాషే మీ వ్యక్తిత్వాన్ని సమర్థతను, మీ తెలివితేటలను వ్యక్తం చేస్తాయి. స్వీయ వ్యక్తీకరణకు పదజాలం ఎంతో ముఖ్యం. మీరు సంభాషణలో ఉపయోగించే పదాలే మీ సంస్కృతి, విద్యా నేపథ్యం, మీలోని పరిపక్వతను బహిర్గతం చేస్తాయి. మీరు పదజాలాన్ని పెంచుకోక పోతే మీలో ఎదుగుదల ఉండదు. మీరు మంచి కమ్యూనికేషన్‌ను పెంపొందించుకునేందుకు రోజూ వారి సంభాషణలకు ఉపయోగించే అతి ముఖ్యమైన పదాలు, వాటి ఉపయోగాన్ని ఇక్కడ ఇస్తున్నాం. పరిశీలించండి.

Take the best mileage of vocabulary , Kick start your vocabulary mission.

Abate - decline క్షీణించు　　Abjure - Renounce విడిచిపెట్టు
You Should abjure alcoholic drinks otherwise your health abates.

acquit - Set free విడుదలచేయు　　convict - Find guilty నేరస్తుడని తీర్పు చెప్పడం
Though he was convicted at first, the court acquitted him after he proved himself guiltless.

Abide - Obey బద్ధమైయుండు　　Abet - Encourage to do wrong నేరమునకు ప్రేరేపించు
You must abide by the law . If you break law it abets children to break the law.

Abound - Be plenty సమృద్ధిగా నుండు　　Abolish - Eradicate నిర్మూలించు
Internet is a is abounds with porn sites. They must be abolished

Learn 2talk

**VENKAT POOLABALA**
Director EFL
ELT Expert,
Resource person and polyglot
Vijayawada.
cell : 9700877409



సంక్రాంతి సందర్భంగా రాయపూడి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి, గ్రామోత్సవం నిర్వహించారు.



సంక్రాంతి సందర్భంగా రాయపూడి గ్రామంలోని చిన్నారులకు బోగి పళ్ళు పోస్తున్న దృశ్యం

## రాజధాని నిర్మాణం కోసం.. ప్రార్థించండి

(1వ పేజి తరువాయి) తాను సికింద్రాబాద్‌లో కాల్ సెంటర్‌కు వెళ్లి తరచూ ప్రార్థనల్లో పాల్గోనడం జరిగేదన్నారు.శేష ఛారిటబుల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డా॥పాల్ దినకరన్ 91 వ సెంటర్‌ను ఏలూరులో ప్రారంభించడం సంతోషకరమన్నారు. క్రైస్తవ సహోదరులంతా ఈ కాల్ సెంటర్‌లో ప్రార్థనలు చేసుకుని స్వస్థత పొందవచ్చన్నారు. విరిగిన, నలిగిన హృదయాల కన్నీళ్లను తుడుచుట కొరకు కాల్ సెంటర్ ప్రార్థనా సహాయాన్ని అందిస్తుందన్నారు.ఛారిటబుల్ ఆర్గనైజెషన్ వ్యవస్థాపకులు పాల్ దినకరన్ ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా పాల్ దినకరన్ మాట్లాడుతూ కృపగల ప్రభువైన ఏసు ప్రతి ఒక్కరి మీద నిలిచి ఉండి వారిని కాచి కాపాడి రక్షిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్‌బాల,ఇండియన్ క్రిష్టియన్ మిషన్ బిషప్ ఎన్ జాన్ ఎస్.డి. రాజు,మన్నా మినిస్ట్రీస్ ఏలూరు బిషప్ ఎన్. ఎలీషా రాజు, రెవరెండ్ పి.జీవన్‌కుమార్,తెలుగు బాప్టిస్ట్ సెంట్రల్ చర్చ్ ఏలూరు రెవరండ్ ఎస్.డేనియల్,మన్నా మనిస్ట్రీస్ ఏలూరు బ్రదర్ ఎం.జ్యోతిరాజు, కార్మెల్ మనిస్ట్రీస్ ఏలూరు పాస్టర్ టి.బెనెజర్ శాస్త్రి,లూథరన్ చర్చి ఫాదర్ రెవరెండ్ డి.ఎస్.వి బిన్ని, సిఎస్ఐ టౌన్ చర్చి రెవరెండ్ అలెగ్జాండర్, బిషప్ శాంతి సాగర్, ఎఐసిసి ప్రశిడెంట్ బ్రదర్ గ్రేహంక్ తదితరులు పాల్గొన్నారు.

## మందడంలో చోరీ

**రావా ప్రతినిధి, మందడం :** తుళ్ళూరు మండలం మందడం గ్రామంలో శుక్రవారం రాత్రి ఆలూరి ఉమామహేశ్వర రావు అనే ఇంట్లో చోరి జరిగింది. ఉమా మహేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి పొరుగూరు వెళ్ళారు. ఆ సమయంలో చోరి జరిగింది. చోరీలో ఏమి పోయాయి అనేది ఇంకా తెలియ లేదు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా రైతులు తమ ఇంటిని వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్ళే ముందు తమకు తెలియచేయాలని గత కొన్ని నెలలుగా రాజధాని గ్రామాల్లో పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయిన ఈ దొంగతనాలు జరుగుతున్నాయి. గ్రామాలో ఉన్న ఇళ్ళను విడిచిపెట్టి బంధువుల ఇళ్ళకు వెళ్ళేవారు ముందస్తుగా దగ్గరలోని పోలీసు స్టేషన్‌లో తెలియచేసి వెళ్ళాలని, ఇలా తెలియచేసినప్పుడు ఆ ఇంటి మీద పోలీసుల నిఘా ఉంటుందని తుళ్ళూరు ఎస్.ఐ. రవిబాబు తెలిపారు.



















Editor-in-Chief : Pattan H Khan, Printed and Published by him, Owner: Pattan H Khan APTEL14598. Printed at Jagathi Publications Ltd., D.No. 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist., A.P.. Cell : 94406 62699, email : info@rajadhanivartalu.com